నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
శుక్రవారం
10 మే
2024
పేజీలు 12
గుంటూరు
పల్నాడు

# అరాచక పాలన కొనసాగనీయం





▸▸ కాసును ఓడించి నరసరావుపేటకు పంపిస్తాం ▸▸ యాదవులు ఓటు అడిగే హక్కు వైసీపీకి లేదు

**మాచవరం మేజర్ న్యూస్:** రాష్ట్రంలో కొనసాగుతున్న అరాచక పాలనను కొనసాగినివ్వమని గురజాల నియోజకవర్గం ఉమ్మడి అభ్యర్థి యరపతినేని శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని గంగిరెడ్డిపాలెం మాచవరం కొత్తపాలెం తురకపాలెం గ్రామాలలో టిడిపి ప్రచార కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా యరపతినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ నియోజకవర్గంలో యాదవుల ఓట్లు అడిగే అర్హత వైసీపీకి లేదని ఆయన అన్నారు. మండలంలో గంగిరెడ్డిపాలెంలో మాజీ టిడిపి మండల కన్వీనర్ ఎరా వెంకటరావు పై దాడి, పిన్నెల్లి బిసి మహిళ పై అత్యాచార ఘటన వైసీపీ నాయకులు , కార్యకర్తలు చేస్తే గురుజాల నియోజకవర్గం ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి బీసీలపై దాడి ఖండించకుండా వైసీపీ నాయకులకు మద్దతు పలకటం మంచి పద్ధతి కాదన్నారు. నాకు గురజాల నియోజకవర్గం లో సీట్ రాదని, తప్పుడు ప్రచారం చేశారని ఆయన అన్నారు. రాష్ట్రంలో టిడిపి గెలుపు తధ్యమని , నియోజకవర్గంలో టిడిపి గెలుపు ఖాయమని ఆయన అన్నారు. గంగిరెడ్డిపాలెంలో కార్యకర్తలు మహిళలు ఘన స్వాగతం పలికారని, ఆయన అన్నారు. నరసరావుపేట పార్లమెంట్ ఎలక్షన్ కోఆర్డినేటర్, శాసన మండల సభ్యులు జంగా కృష్ణమూర్తి మాట్లాడుతూ గురజాల నియోజకవర్గ ఉమ్మడి అభ్యర్థి యరపతినేని శ్రీనివాసరావు కు నాకు సమనమే లేదని తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆయన అన్నారు. గురజాల నియోజకవర్గం లో ఉమ్మడి అభ్యర్థి ఎరపతినేని శ్రీనివాసరావు గెలుపును ఎవరు ఆపలేరని ఆయన అన్నారు. నియోజకవర్గంలో కాసు మహేష్ రెడ్డిని ఓడించి నరసరావుపేటకు పంపుతామని ఆయన అన్నారు. నరసరావుపేట పార్లమెంట్ వైసిపి అభ్యర్థి డాక్టర్ అనిల్ కుమార్ యాదవ్ నరసరావుపేట పార్లమెంటులో, నియోజకవర్గంలో ప్రచారం చేస్తున్నప్పుడు అనిల్ యాదవ్ మాట్లాడుతూ తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆయన అన్నారు. అనిల్ కుమార్ యాదవ్ ప్రచారాలు తిరిగిన తర్వాత యాదవ మధ్య గొడవ జరుగుతున్నాయని ఆయన అన్నారు. వైసీపీ ప్రభుత్వంలో బీసీలకు రెండు పర్యాయాలు మంత్రిగా పనిచేసిన పార్థసారథి, ఎమ్మెల్సీ గా ఉన్న నాకు ఏమి న్యాయం జరగలేదని ఆయన అన్నారు. బీసీలకు టిడిపిలోనే గౌరవం ఉందని ఆయన అన్నారు. నేను రెండు సార్లు ఎమ్మెల్యేగా చేసినప్పటికీ, ఎమ్మెల్సీగా ఉన్నప్పటికీ ఫోటో కాలు పాటించకుండా వైసీపీ

మిగతా 2లో

# వైకాపా వీరవిధేయ పోలీసులపై వేటు

- కన్నెర్ర చేసిన ఎన్నికల సంఘం
- మాచర్లలో ఇద్దరు సిఐలు ఒక ఎస్సై పై వేటు







పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గంలో ఎమ్మెల్యే పిన్నెల్లి సోదరుల అరాచకాలకు కొమ్ముకాసిన పోలీసులపై ఎన్నికల సంఘం (ఈసీ) వేటు వేసింది. మాచర్ల టౌన్ సీఐ శరత్‌బాబు, కారంపూడి సీఐ చిన్నమల్లయ్య, వెల్దుర్తి ఎస్సై వి.శ్రీహరిలను బదిలీ చేసింది.

... 2లో..









## వైసీపీ లో స్పష్టంగా ఓటమి భయం : గళ్ళ మాధవి



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో:** జగన్ రెడ్డిలో ఓటమి భయం స్పష్టంగా కనిపిస్తుందని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ,జనసేన,బీజేపీ ఉమ్మడి అభ్యర్థి శ్రీమతి గళ్ళా మాధవి ఎద్దేవా చేశారు. బుధవారం గుంటూరు 49,52 డివిజన్ లలో గళ్ళ మాధవి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గుంటూరు వేళాంగిణి నగర్, పొట్టి శ్రీరాములు నగర్ లో జోన్ 5 టీడీపీ ఇంచార్జి కోవెలమూడి రవీంద్ర, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి తాడిశెట్టి మురళి, దేగల ప్రభాకర్,మద్దిరాల మ్యాని, కసుకుర్తి హనుమంతరావు లతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గళ్ళా మాధవి మాట్లాడుతూ ... అస్తవ్యస్తమైన దిక్కుమాలిన పాలనపై ప్రజల్లో వస్తున్న వ్యతిరేకతను ఊహించి ముందే ఓటమిని అంగీకరిస్తున్నాడు. జగన్ రెడ్డి ఐదేళ్లుగా రాష్ట్రాన్ని , రాష్ట్ర వనరులను నాలుగు లక్షల కోట్లకు దోచుకున్నాడు. ఇప్పటికే 10 లక్షల కోట్ల అప్పులు చేశాడు అసలు గతంలో ఎప్పుడైనా ప్రభుత్వ ఉద్యోగులు జీతం కోసం ఎదురుచూసే రోజులు ఉన్నాయా ఏకానీ జగన్ రెడ్డి వచ్చాక ఉద్యోగులు జీతము మహా ప్రభు అని మొరపెట్టుకునే పరిస్థితి. జగన్ రెడ్డికి ప్రజా శ్రేయస్సు ఏమాత్రం పట్టదు తన కుటుంబం తన ఆదాయం తప్ప మరో ఆలోచన ఉండదని మాధవి తెలిపారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ శ్రీవల్లి, తెలగతోటి సుధీర్,మద్రిపాటి శ్రీనివాస్, మునగ నూకాలమ్మ,కన్నసాని బాజీ తదితరులు పాల్గొన్నారు.

## పోస్టల్ బ్యాలెట్ ను వినియోగించుకున్న జెసి



**గుంటూరు, మేజర్ న్యూస్:** వెస్ట్ ఫెసిలిటేషన్ సెంటర్ ప్రభుత్వ మహిళా కళాశాలలో గురువారం పోస్టల్ బ్యాలెట్ జిల్లా జాయింట్ కలెక్టర్, మంగళగిరి రిటర్నింగ్ అధికారి జి. రాజకుమారి, గుంటూరు పశ్చిమ రిటర్నింగ్ అధికారి, నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ కె రాజ్యలక్ష్మీ వినియోగించుకున్నారు.

## అరాచక పాలన కొనసాగనీయం



మొదటిపేజి తరువాయి

ప్రభుత్వంలో అవమానం జరిగిందని ఆయన అన్నారు. నేను టిడిపి 1988 నుండి 1996- 97 వరకు టిడిపిలో పదవులు ఉండి టిడిపికి పనిచేశానని ఆయన అన్నారు. నరసరావుపేట పార్లమెంటులో యాదవులు అభివృద్ధి చెందామని, యాదవ్ పిల్లలను చదివించుకుంటూ మంచిగా ఉన్నామని, నెల్లూరు నుంచి వచ్చి నీవు ఏమి చెప్పనవసరం లేదన్నారు. రాష్ట్రంలో టిడిపి నియోజకవర్గంలో ఎరపతినేని గెలుపు తధ్యమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ బడిగుంచల వెంకటేశ్వర్లు, జనసేన మండల అధ్యక్షుడు బి శ్రీనివాసరావు, టిడిపి మాజీ కన్వీనర్ ఏరా శ్రీ వెంకట్రావు ఎడ్లపల్లి రామారావు, మండల తెలుగు యువత షేక్ అస్సాన్వలి, కొత్తపాలెం సర్పంచులు గుదే రామారావు, క్లస్టర్ ఇంచార్జ్ ఏమని రామారావు, ఎస్ఎస్ఎల్ అధ్యక్షుడు కాశీమల సేవిరి బాబు, మాలపాటి మల్లయ్య చల్లపల్లి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ కు ఎలాంటి సమస్య లేకుండా చూడాలి

### అధికారులను ఆదేశించిన కమిషనర్ కీర్తి చేకూరి



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో:** సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా ఈ నెల 13 జరగనున్న పోలింగ్ కు ఏ సమస్యలు లేకుండా అవసరమైన చర్యలు ప్రణాళికాబద్ధంగా తీసుకోవాలని నగర కమిషనర్, తూర్పు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి కీర్తి చేకూరి అధికారులను ఆదేశించారు. గురువారం నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోని రిటర్నింగ్ అధికారి చాంబర్ లో పోలింగ్ రోజు చేపట్టాల్సిన ఏర్పాట్లపై అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ %ఓ% ఆర్ఓ మాట్లాడుతూ, ఈ నెల 13 న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో గుంటూరు తూర్పు నియోజకవర్గంలో సెక్టార్ అధికారుల వారీగా కేటాయించిన పోలింగ్ కేంద్రాల్లో ఓటింగ్ కు ఏ సమస్యలు లేకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలన్నారు. ప్రదానంగా ఏఈలు తమ పరిధిలోని పోలింగ్ కేంద్రాల్లో సిసి కెమెరాలు, పిడిఎంఎస్ యాప్ వినియోగం, ఉదయం 5 గంటలకల్లా మాక్ పోలింగ్ జరిగేలా, ఎక్కడైనా సాంకేతిక సమస్యలు ఎదురైతే పరిష్కార చర్యలు తీసుకోవడం, పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతుల ఏర్పాటు ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని స్పష్టం చేశారు. ఈఈ సుందర్రామిరెడ్డి ఇంజినీరింగ్ అధికారులు, సిబ్బందితో ఆయా ఏర్పాట్లను పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. జిఎంసి ప్రధాన కార్యాలయంలో ప్రత్యేకంగా రిపోర్టింగ్ టీం, క్విక్ రియాక్షన్ టీం లను ఏర్పాటు చేస్తామని, పోలింగ్ సమయంలో శాంతి భద్రతలు, సాంకేతిక సమస్యలు ఎదురైనా తక్షణం రిటర్నింగ్ అధికారి టీం లేదా రిపోర్టింగ్ టీం దృష్టికి తీసుకువచ్చేలా పిఓలకు అవగాహన కల్గిస్తామని తెలిపారు. ఆచార్య నాగార్జున యూనివర్సిటీలోని స్ట్రాంగ్ రూమ్ ల వద్ద ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు చేపట్టాల్సిన ఏర్పాట్లను పూర్తి చేయాలని ఈఈని ఆదేశించారు. అనంతరం ఈ నెల 12 జరిగే పోలింగ్ కు సంబందించిన మెటీరియల్ పంపిణీ కేంద్రమైన ఏసి కాలేజిని పరిశీలించి, పోలింగ్ కు ముందు రోజు ఉదయం నుండే పోలింగ్ మెటీరియల్ పంపిణీ చేస్తామన్నారు. ఏసి కాలేజిలో మెటీరియల్ పంపిణీకి అవసరమైన టేబుల్స్ అరేంజ్మెంట్స్ ని పట్టణ ప్రణాళిక అధికారులను, ట్రాన్స్పోర్ట్, సిబ్బందికి భోజన సదుపాయాలను ఇంజినీరింగ్ అధికారులను అడిగి తెలుసుకొని, సమస్యలు తలెత్తకుండా అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. కార్యక్రమాల్లో ఏఆర్ఓలు సునీల్ కుమార్, భీమరాజు, ప్రదీప్ కుమార్, డిప్యూటీ కమిషనర్ వెంకట కృష్ణయ్య, ఎంహెచ్ఓ మధుసూదన్, ఈఈ సుందర్రామిరెడ్డి, సెక్టోరియల్ అధికారి బి.శ్రీధర్ బాబు, డిఈఈ రమేష్ బాబు, ఏసిపి మురళి, మేనేజర్ ఎస్.ఎన్.ప్రసాద్, ఎస్ఎస్ రాంబాబు, సూపరింటిండెంట్ పద్మనాభరావు, ఎలక్షన్ డిప్యూటీ తహసిల్దార్ మల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# వైకాపా వీరవిధేయ పోలీసులపై వేటు

**పల్నాడు జిల్లా నేటి దినపత్రిక సూర్య. బ్యూరో:** పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గంలో ఎమ్మెల్యే పిన్నెల్లి సోదరుల అరాచకాలకు కొమ్ముకాసిన పోలీసులపై ఎన్నికల సంఘం (ఈసీ) వేటు వేసింది. మాచర్ల టౌన్ సీఐ శరత్‌బాబు, కారంపూడి సీఐ చిన్నమల్లయ్య, వెల్దుర్తి ఎస్సై వి.శ్రీహరిలను బదిలీ చేసింది. ఠాణాల్లో ఎస్సైలు, సీఐల ప్రోత్సాహంతోనే మాచర్లలో వైకాపా అల్లరిమూక చెలరేగిపోతోందని తెదేపా నేతలు ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశారు. దీనిపై ఆలస్యంగానైనా ఈసీ స్పందించి వారిపై వేటు వేసింది. కారంపూడి సీఐ చినమల్లయ్య మార్చి 26న కారంపూడిలో ఓ టీ స్టాల్ వద్ద టీ తాగుతున్న తెదేపా కార్యకర్తలను పిస్తోలు చూపించి బెదిరించారు. ఇక్కణ్నుంచి వెళ్లకపోతే కాల్చిపడేస్తా అంటూ రెచ్చిపోయారు. 2021లో పురపాలక ఎన్నికల వేళ వినుకొండ సీఐగా ఉన్నప్పుడు.. దొంగ ఓట్లు వేస్తున్నారని ఫిర్యాదు చేసిన బీఎస్పీ నాయకుడు రాజు, సీపీఐ నాయకుడు చిన్న పోదాల శీనుపైనే ఎదురుదాడికి దిగడం పెద్దవివాదానికి దారితీసింది. మాచర్ల పట్టణంలో తెదేపా శ్రేణులపై వరుస దాడులు చోటుచేసుకుంటున్నా టౌన్ సీఐ శరత్‌బాబు చర్యలు తీసుకోలేదు. తెదేపా కార్యకర్త ఇర్ల సురేష్ కారును వైకాపా మూకలు తగలబెట్టినా, ఇటీవల 13వ వార్డులో ప్రచారంలో పాల్గొన్న తెదేపా కార్యకర్తలపై వైకాపా వర్గీయులు దాడికి దిగినా ఆయన స్పందించలేదు. వెల్దుర్తి ఎస్సై శ్రీహరి తెదేపా సానుభూతిపరులపై కేసులు పెట్టి, ఠాణాకు పిలిచి వేధించేవారనేది ప్రధాన ఆరోపణ. పార్టీ మారతావా లేదా అంటూ.. తెదేపా సానుభూతిపరుడైన మత్స్యకారుడు దుర్గారావును సంబంధం లేని కేసులో ఇరికించి హింసించడం, చివరకు అతను ఆత్మహత్య చేసుకోవడం దుమారం రేపింది

# ప్రజా సమస్యలను గాలికి వదిలేసిన వైసీపీ: గళ్ళా మాధవి



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో:** వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి నేటి వరకు ప్రజా సమస్యల పై దృష్టి పెట్టకుండా, ప్రజలను గాలికి వదిలేసారని గుంటూరు పశ్చిమ నియోజకవర్గం 23 డివిజన్ లో గుండారావు పేట, 35వ డివిజన్ పట్టాభిపురంలో మాజీ శాసన మండలి చైర్మన్ మొహమ్మద్ షరీఫ్ తో కలిసి గళ్ళ మాధవి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. 23వ డివిజన్ గూండారావుపేటలో స్థానిక సమస్యలు ఆమెకు స్వాగతం పలికాయి. డ్రైనేజి వ్యవస్థ అస్తవ్యస్తం అయ్యింది. మంచి నీటి పైపు లైన్ లు డ్రైనేజి లో ఉన్నాయి.గతంలో కలుషిత నీరు తాగి అనేక మంది చనిపోయిన కూడా వైసీపీ ప్రభుత్వానికి చీమ కుట్టినట్లు కూడా లేకపోయిందని, పాలకులు ప్రజా సమస్యలలు పరిష్కరించాలి తప్ప మీకు పథకాలు ఇస్తున్నాము.మీరు ప్రజా సమస్యలు పట్టించుకోము.అంటే కుదరదని గళ్ళ మాధవి హెచ్చరించారు. మేము అధికారంలోకి రాబోతున్నాము, వచ్చిన వెంటనే ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తామని గల్లా మాధవి హామినిచ్చారు. 23వ డివిజన్ చెందిన వైసీపీలో సీనియర్ నాయకులు విచ్చేపల్లి కోటి రత్నారెడ్డి టీడీపీలో చేరారు. వీరికి గళ్ళా మాధవి కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. 32వ డివిజన్ కు చెందిన వైసీపీ డివిజన్ అధ్యక్షుడు మన్నేపల్లి కోటేశ్వరావు టీడీపీలో చేరారు. వీరితో పాటు 150 మంది బ్రాహ్మణ సామాజిక వర్గానికి చెందిన పురోహితులు టీడీపీలో చేరారు. వీరికి టీడీపీ జోన్ 5 ఇంచార్జ్ కోవెలమూడి రవీంద్ర పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో కోనూరి సతీష్ శర్మ, పాటిబండ్ల విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## గుంటూరు పశ్చిమ లో మన్నవ ప్రచారం

**గుంటూరు, మేజర్ న్యూస్** గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలోని 36వ డివిజన్ లో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థిగా బలపర్చిన గల్లా మాధవి గారితో కలిసి ఎన్నికల ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, ఎన్టీఆర్ ట్రస్ట్ డైరెక్టర్ మన్నవ మోహనకృష్ణ గారు. ఈ సందర్భంగా మన్నవ మోహన కృష్ణ మాట్లాడుతూ... ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థులు చేతులెత్తేశారని కార్యకర్తలు సైతం ప్రచారంలో పాల్గొనట్లేదని మన్నవ మోహనకృష్ణ అన్నారు. ప్రగతి అనే ఫలాన్ని అందుకోవాలంటే చంద్రబాబే రావాలని స్పష్టం చేసారు. ఉమ్మడి అభ్యర్థి అయిన గళ్ళ మాధవి గారిని అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని కోరారు.



## విజయోస్తు అంటూ మాధవిని దీవించిన జనసేన నేత పవన్



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో:** గుంటూరు పశ్చిమలో వైసీపీ అరాచకశక్తుల పై పోరాడే సత్తా ఉన్న గళ్ళా మాధవికి జనసేన పార్టీ తోడుగా ఉంటుందని జనసేన అధినేత గళ్ళా మాధవికి భరోసానిచ్చారు. గురువారం జనసేన కేంద్ర కార్యాలయంలో గళ్ళా మాధవి, పవన్ కళ్యాణ్ ను కలుసుకొని ఆశీర్వాదం తీసుకున్నారు.జనసైనికులు గళ్ళా మాధవి గెలుపులో కీలకపాత్ర పోషించాలని,అలాగే గుంటూరు పశ్చిమలో ఉన్న వైసీపీ నాయకులూ గెలిచి, జనసేనలోకి వస్తామన్న వార్తలను తానూ ఖండిస్తున్నాని, ఎన్డీయే కూటమి అభ్యర్థి గళ్ళ మాధవికే తన మద్దతు ఉంటుందని, జనసేన నాయకులు ఖచ్చితంగా గళ్ళా మాధవికి అండగా ఉండాలని పవన్ కళ్యాణ్ గారు పిలుపునిచ్చారు.

### గుంటూరులో నగదు సీజ్

**గుంటూరు, మేజర్ న్యూస్:** జిల్లాలో సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో గురువారం ఫ్లైయింగ్ స్క్వాడ్ లు ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనకు సంబంధించి నిర్వహించిన గుంటూరు పశ్చిమ నియోజకవర్గ పరిధిలో రూ.42,500/- ల విలువ గల నగదు , మంగళగిరి నియోజకవర్గ పరిధిలో రూ.87,500/- ల నగదు , గుంటూరు తూర్పు నియోజకవర్గ పరిధిలో రూ. 2,96,500/- ల నగదు, తాడికొండ నియోజకవర్గ పరిధిలోరూ.35,000/- ల విలువ గల వస్తువులు సీజ్ చేయడం జరిగింది. జిల్లాలో ఎన్నికల నేపథ్యంలో జరిగిన తనిఖీలలో మే 09 వ తేది సాయంత్రం 6 గంటల వరకు రూ.3,64,11,311/- ల విలువైన నగదు, మద్యం, ఇతర వస్తువులను సీజ్ చేయటం జరిగింది.

## వైసిపి విశాఖ జిల్లా ఎంపీ ఎమ్మెల్యేలు కు మద్దతుగా మాదిగ మహాసేన ప్రచారం



**గుంటూరు, మేజర్ న్యూస్:** రాష్ట్రవ్యాప్త పర్యటనలో భాగంగా గురువారం మాదిగ మహాసేన అధ్యక్షులు కొరిటిపాటి ప్రేమ్ కుమార్, విశాఖ జిల్లాలో 54వ వార్డు లో మద్రిపాలెం, కంచరపాలెం, గంట్యాడ, గోపాలపట్నం,కాలనీలో మాదిగల తో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది స్థానిక మాదిగ మహాసేన కు సంఘీభావం తెలియపరిచారు మాదిగలంతా వైఎస్ఆర్ సీపీకే ఓటు వేయాలని కరపత్రాలను పంచి జగన్మోహన్ రెడ్డి గారు మాదిగ లకు అందించిన సంక్షేమ పథకాలను దీంట్లో ముద్రించడం జరిగింది అని ప్రతి మాదిగ పల్లెలో జగన్మోహన్ రెడ్డి గారు మాదిగలకు చేసిన పథకాలు వివరించి ప్రతి గడప గడపకు తిరిగి ప్రతి మాదిగ కుటుంబానికి కరపత్రం పంచి మరలా జగన్ మోహన్ రెడ్డి గారిని సీఎం గా గెలిపించుకోవాలని మాదిగ ప్రజలకు తెలియ పరిచటం జరిగింది ఈ కార్యక్రమంలో, విశాఖపట్నం జిల్లా అధ్యక్షులు ముప్పిడి నర్సింగ్, ముప్పాటి అచ్చరావు,54వార్డ్ ప్రెసిడెంట్ కడితి చిరంజీవి,అల్లిబిల్లి yvv dn ప్రసాద్, కడితి దుర్గా కైలాష్ కుమార్, కడితి వెంకట శివ ప్రసాద్, కడితి రమేష్, చెంగల్ల శ్రీను, కడితి నర్సింగ్, గుంటూరు జిల్లా మాదిగ మహాసేన కూనిపూడి గోపి, పత్తిపాడు నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి చిలుక రమేష్ , గుంటూరు పశ్చిమ నియోజకవర్గం అధ్యక్షులు కొదమలవినయ్, పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి దొప్పలపూడి ఎలమంద,తదితరులు పాల్గొన్నారు

# టీడీపీకి మహిళలే బుద్ధిచెబుతారు

### రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజిని

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో:** వైఎస్సార్ సీపీ మహిళా నాయకులపై దాడులు చేసి, రాష్ట్రంలోని మహిళలను భయభ్రాంతులకు గురి చేయాలని టీడీపీ దుష్ట పన్నాగం పన్నుతోందని, మహిళలంతా ఆదిశక్తుల్లై టీడీపీని భస్మం చేస్తారని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి, వైఎస్సార్ సీపీ పశ్చిమ నియోజకవర్గ అభ్యర్థి విడదల రజిని తెలిపారు. గుంటూరు నగరంలోని 39, 44 డివిజన్లలో గురువారం జరిగిన మనతో మన రజినమ్మ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో మహిళలంతా జగనన్న వైపే ఉన్నారనే భయంతో టీడీపీ నాయకులు మహిళలపై దాడులు చేసి, వారిని పోలింగ్‌కు రాకుండా చేయాలని కుట్రలు పన్నుతున్నారని పేర్కొన్నారు. మాచర్లలో ఎమ్మెల్యే పీఆర్కే సతీమణిపైనా, నల్లజర్లలో రాష్ట్ర హోం మంత్రి తానేటి వనిత పైనా దాడులకు పాల్పడటం ఇందులో భాగమేనన్నారు.ఎన్నికల్లో న్యాయబద్ధంగా గెలవలేమనే భయంతోనే టీడీపీ అడ్డదారులు తొక్కుతోందని, వారెన్ని కుటిల యత్నాలు, కుతంత్రాలు చేసినా ప్రజలు వాటిని భగ్నం చేసి తీరుతారని అన్నారు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారని, రానున్న ఎన్నికల్లో నీతికి,నిజాయతీకి, ధర్మానికే పట్టం కడతారని అన్నారు. ఎంపీ అభ్యర్థి కిలారు వెంకటరోశయ్య మాట్లాడుతూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విజయాన్ని ఎవరూ అడ్డుకోలేరని స్పష్టం చేశారు. దొంగ హామీలతో చంద్రబాబునాయుడు మరోసారి మోసం చేయడానికి ఎన్నికల సమయంలో ముందుకు వచ్చారని తెలిపారు. ఆయన హామీలను ప్రజలెవరూ నమ్మబోరని పేర్కొన్నారు.

**జగనన్నకు తిరుగులేదు: శాసనమండలి విప్ అప్పిరెడ్డి**

44వ డివిజన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో శాసనమండలి విప్ లేళ్ల అప్పిరెడ్డి మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో జగనన్నకు ఎప్పటికీ తిరుగు ఉండదని చెప్పారు. అనేక సంక్షేమ పథకాల ద్వారా రికార్డు సృష్టించిన ఏకైక సీఎం జగన్ మోహన్‌రెడ్డి అని కొనియాడారు. ప్రజల ప్రేమను పొందిన ఆయన తిరిగి భారీ మెజారిటీతో అధికారంలోకి రావడం ఖాయమని స్పష్టం చేశారు. ఎమ్మెల్సీ చంద్రగిరి ఏసురత్నం మాట్లాడుతూ చంద్రబాబు జిమ్మిక్కులు ప్రజలందరికీ తెలుసనని చెప్పారు. ఆయనతోపాటు ఆయన దుష్టచతుష్టయం ఎంతగా దుష్ప్రచారాలు చేసినా వ్యర్థమేనన్నారు. ఈ ఎన్నికల్లో గెలిచేది జగనన్నే అని స్పష్టంచేశారు.

**చంద్రబాబు బూటకపు మాటలు నమ్మొద్దు : మద్దాళి గిరి**

సమావేశంలో వైఎస్సార్ సీపీ నగర అధ్యక్షుడు మద్దాళి గిరి మాట్లాడుతూ



చంద్రబాబు సంపద సృష్టిస్తాననడం పచ్చి బూటకమని, ఆయన సీఎంగా చేసిన 14 ఏళ్లు కూడా రాష్ట్ర ప్రభుత్వ ఖజానాలో రెవెన్యూ లోటే అని ప్రభుత్వ రికార్డులే చెబుతున్నాయని అన్నారు. ప్రస్తుతం డిజిటల్ యుగంలో చంద్రబాబు మాయమాటలు నమ్మేంత పిచ్చివాళ్లు ఎవరూ లేరన్నారు.

**పేదలంటే చంద్రబాబుకు చులకన: రావెల**

మాజీ ఎమ్మెల్యే రావెల కిషోర్‌బాబు మాట్లాడుతూ చంద్రబాబుకు ఎస్సీలన్నీ, పేదలన్నా చులకన అని, ఐదేళ్లకోసారి పేదల ఓట్లు డబ్బులతో కొని గెలవచ్చనే అహంకారం ఆయనది అని అన్నారు. నియోజకవర్గ వైఎస్సార్ సీపీ నాయకుడు రాతంశెట్టి రామాంజనేయులు(లాల్‌పురం రాము) మాట్లాడుతూ గుంటూరు వెస్ట్‌లో వైఎస్సార్ సీపీ విజయఢంకా మోగించడం ఖాయమని అన్నారు. తొలుత మంత్రి రజిని 39వ డివిజన్‌లోని కృష్ణబాబు కాలనీ, గుజ్జనగుండ్ల ఆంజనేయస్వామి గుడి ప్రాంతాల్లో పర్యటించారు. కార్యక్రమంలో డివిజన్ వైఎస్సార్ సీపీ నాయకులు మార్కెట్ బాబు, డివిజన్ అధ్యక్షుడు షఫీ, స్థానిక వైఎస్సార్ సీపీ నాయకులు, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు పాల్గొన్నారు. 44వ డివిజన్ పరిధిలో నాయుడుపేట, సాకేతపురం మెయిన్‌రోడ్డు, జెండా చెట్టు సెంటర్, ఆంజనేయపేట, రెడ్ల బజారు, చెరువుకట్ట, గౌతమీ నగర్ ఎస్సీ కాలనీ ప్రాంతాల్లో పర్యటించారు. కార్యక్రమంలో డివిజన్ వైఎస్సార్ సీపీ నాయకులు వంగల వలివీరారెడ్డి, పోకల వసంత్, విష్ణువర్ధన్‌రెడ్డి, కారసాని స్టీఫెన్, సంజీవ్, చిలకా సురేష్, కాకి శ్రీనివాసరావు, సుబ్బారావు తదితరులు పర్యటించారు.

# పెమ్మసాని ఆధ్వర్యంలో చేరికలు

### టిడిపి కండువా కప్పుకున్న వైసిపి నాయకులు

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో:** 'వైసీపీ పని అయిపోయింది. వైసీపీ ఫ్యాన్ కి రోజుకో రెక్క విరిగిపోతుంది. ఆరాచక పాలనను భరించలేని నాయకులు టిడిపిలోకి వస్తున్నారు.' అని గుంటూరు పార్లమెంటు టిడిపి అభ్యర్థి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడారు. గుంటూరు తూర్పు నియోజకవర్గంకు చెందిన 20 మంది వైసీపీ నాయకులైన వార్డు కన్వీనర్లు, సచివాలయ కన్వీనర్లు, డివిజన్ అధ్యక్షులు టిడిపిలో డాక్టర్ పెమ్మసాని ఆధ్వర్యంలో గురువారం చేరారు. పార్టీలో చేరిన నాయకులకు టిడిపి కండువాలు కప్పి పెమ్మసాని ఆహ్వానించారు. ఈ సందర్భంగా పెమ్మసాని మాట్లాడుతూ టిడిపి ఆదర్శభావాలకు ఆకర్షితులైన నాయకులు వైసిపిని వదిలి టిడిపిలో చేరుతున్నారని వివరించారు. అనంతరం టిడిపిలో చేరిన నాయకులు మాట్లాడుతూ పెమ్మసాని వంటి విద్యావంతుడు అయిన నాయకుల తో కలిసి పనిచేయాలనే ఉద్దేశంతో పార్టీలో చేరామని, పెమ్మసాని నేతృత్వంలో పార్టీలో చేరుతున్నామని తెలిపారు.





**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో:** గుంటూరు జిల్లాకు వచ్చిన ట్రైనీ ఐపీఎస్ అధికారులకు ఎన్నికల ప్రక్రియలోఅనుసరించాల్సిన విధివిధానాలు, చేపట్టవలసిన భద్రతా చర్యల గురించి, ఎస్ ఎస్ టి చెక్ పోస్టుల వద్ద వాహనాల తనిఖీల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు ,ఎన్నికల మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ రూల్స్ వివరించిన గుంటూరు జిల్లా ఎస్పీ తుషార్ డూడి గురువారం వివరించారు. గురువారం గుంటూరు జిల్లా ఎస్పీ తుషార్ డూడి మంగళగిరి ఖాజా టోల్ గేట్ వద్ద వాహనాల తనిఖీలు నిర్వహించే పోలీసు అధికారుల పని తీరును

### ఎన్నికల విధివిధానాలపై వివరించిన ఎస్పీ

పరిశీలించారు. 2024 సార్వత్రిక ఎన్నికల సందర్భంగా ఎన్నికల నిర్వహణ ప్రక్రియ, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ రూల్స్, ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికల నిర్వహణ కోసం తీసుకోవలసిన చర్యలను గురించి వివరించారు. చెక్ పోస్టుల వద్ద వాహనాల తనిఖీల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను గురించి జిల్లాకు వచ్చిన ట్రైనీ ఐపీఎస్ అధికారులకు జిల్లా ఎస్పీ తుషార్ డూడి వివరించారు. ఎన్నికల సమయంలో శాంతి భద్రతల నిర్వహణ, ప్రవర్తనా నియమావళి అమలు, ఎన్నికలు ప్రశాంతంగా, సాఫీగా సాగేలా అనుసరించాల్సిన భద్రతా , బందోబస్త్ విధానాలు గురించి, కేంద్ర సాయుధ పోలీసు బలగాల అవసరం, మోహరింపు, ఫ్లాగ్ మార్చ్ నిర్వహణ, ఓటర్లలను ప్రలోభాలకు గురిచేసే అక్రమ మద్యం, డబ్బులు మరియు ఇతర వస్తువులు కట్టడి, వాహనాల తనిఖీ, సెర్చ్ & సీజర్‌లు, పోలింగ్ స్టేషన్ల నిర్వహణ తదితర అంశాల గురించి ట్రైనీ ఐపిఎస్ అధికారిణులకు జిల్లా ఎస్పీ తుషార్ డూడి వివరించారు. ఎస్పీ తుషార్ డూడి ఐపిఎస్ తో పాటు ట్రైనీ ఐపిఎస్ అధికారి అయిన మనోజ్ హెగ్డే ఐపిఎస్ స్పెషల్ బ్రాంచ్ సి ఐ వెంకట రావు ఇతర ముఖ్య అధికారులు పాల్గొన్నారు

# మహారాణా ప్రతాప్ సింగ్ జయంతి వేడుకలు



గుంటూరు (సాంస్కృతికం) మేజర్ న్యూస్ : స్థానిక బృందావన్ గార్డెన్స్ శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయ ప్రాంగణం అన్నమయ్య కళావేదికపై బొందిలి వారి నిర్వహణలో రాష్ట్ర అధ్యక్షులు కె. శంకర్ సింగ్ ఆధ్వర్యంలో గురువారం మహారాణా ప్రతాప్ సింగ్ 485వ జయంతి వేడుకలు జరిగాయి. తొలుత ఆలయ కమిటి అధ్యక్షులు సీహెచ్. మస్తానయ్య జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభకు రామరాజు ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ రామరాజు శ్రీనివాస్ అధ్యక్షత వహించారు. అతిథులుగా మాజీ యం.ఎల్.సి. డొక్కా మాణిక్య వరప్రసాద్, విశ్రాంత అడిషనల్ యస్.పి. భూపాల్ సింగ్, విద్యావేత్త నూతలపాటి తిరుపతయ్య, మహేందర్ సింగ్, శిండే లక్ష్మీనారాయణ, కుమార్ శేఖర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు క్షత్రి ధర్మనారాయణ సింగ్, ఛత్రపతి శివాజీ ట్రస్ట్ గుంటూరు జిల్లా అధ్యక్షులు జాజం సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొని రాణాప్రతాప్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్ళర్పించారు. అనంతరం డాక్టర్ ఎస్. దేవి దయానంద్ సింగ్, బొందిలి నిత్య శ్రీ హర్షిణి, భువనశ్రీ లను ఘనంగా సత్కరించారు. మహారాణా ప్రతాప్ సింగ్ చరిత్ర భవిష్యత్ తరాలు తెలుసుకోవలసిన అవసరం ఉందని వక్తలు పేర్కొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వెంకట్ మృతి



గుంటూరు క్రైం, మేజర్ న్యూస్ : గుంటూరు నగర శివారు పెద్దపలకలూరు చెందిన కారసాని శ్రీనివాసరావు (లేట్) కుమారుడు వెంకట్ (32) రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. గురువారం సాయంత్రం ద్విచక్ర వాహనంపై గుంటూరు వస్తుండగా బోయపాలెం సమీపంలో కారు ఢీ కొట్టినట్లు తెలిసింది. చికిత్స కోసం వెంకట్ ను గుంటూరు ఉదయ హాస్పిటల్‌కు తరలించగా మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతుడు వెంకట్‌కు వివాహమైంది. భార్య ఇద్దరు సంతానం ఉన్నారు. గతంలో రౌడీ షీటర్‌గా ఉన్న తండ్రి శ్రీనివాసరావు ప్రత్యర్థుల చేతిలో దారుణ హత్యకు గురయ్యాడు. వెంకట్ మృతి సంఘటన తెలిసిన వెంటనే తల్లి పద్మావతి స్పృహ తప్పి పడిపోయారు. ఈ సంఘటన కారసాని కుటుంబ సభ్యులను, అభిమానులను కంటతడి పెట్టించింది.

## 2949 మంది పోస్టల్ బ్యాలెట్ వినియోగం

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో



ఎన్నికల విధులు కేటాయించబడిన ఉద్యోగులు తూర్పు నియోజకవర్గంలో పోస్టల్ బ్యాలెట్ ని 2949 మంది వినియోగించుకున్నారని నగర కమిషనర్, తూర్పు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి కీర్తి చేకూరి గురువారం తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ %డ% ఆర్ఓ మాట్లాడుతూ, ప్రస్తుత సార్వత్రిక ఎన్నికల విధుల్లో ఉన్న ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కుని వినియోగించుకోవడానికి అనువుగా ఏసి కాలేజి ఫెసిలిటేషన్ సెంటర్ లో తగిన ఏర్పాట్లు చేశామన్నారు. గురువారం ఇతర నియోజకవర్గాలతో కలిపి 132 మంది పోస్టల్ బ్యాలెట్ ని వినియోగించుకున్నారన్నారు. గుంటూరు తూర్పు నియోజకవర్గానికి సంబంధించి పోస్టల్ బ్యాలెట్ ని ఈ నెల 5వ తేదీ నుండి 9 వ తేదీ వరకు ఇతర నియోజకవర్గాలతో కలుపుకొని 3143 మందికి 2949 మంది (93.83%) తమ ఓటుని వినియోగించుకున్నారని తెలిపారు.

# సార్వత్రిక ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి






- 13న ఎన్నికల నిర్వహణ
- అధికారులతో సమీక్షించిన రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి మీనా

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో

జిల్లాలో సార్వత్రిక ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం పకడ్బందీగా చేపట్టడం జరిగిందని కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి ఎం. వేణుగోపాల్ రెడ్డి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముకేష్ కుమార్ మీనా కు తెలిపారు. గురువారం రాష్ట్ర సచివాలయం నుండి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముకేష్ కుమార్ మీనా డిజిపి హరీష్ కుమార్ గుప్తా తో కలసి రాష్ట్రంలో మే 13 వ తేదీన జరుగనున్న సార్వత్రిక ఎన్నికల నిర్వహణకు చేయాల్సిన ఏర్పాట్లు , బందోబస్తు విస్తరణ ప్రణాళికలు తదితర అంశాలపై జిల్లా ఎన్నికల అధికారులు మరియు జిల్లా ఎస్పీ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టరేట్ లోని వీసీ సమావేశ మందిరం నుండి కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి ఎం. వేణుగోపాల్ రెడ్డి , ఐజి సర్వ శ్రేష్ఠ త్రిపాఠి, జిల్లా ఎస్పీ తుషార్ డూడి తో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి ఎం. వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ పోలింగ్ నిర్వహణకు సంబంధించి పోలింగ్ పర్సన్స్ ను పూర్తి స్థాయిలో నియమించడం జరిగిందని , వారికి పూర్తిస్థాయిలో శిక్షణ అందించడం జరిగిందన్నారు. మే 11 వ తేదీన మూడవ ర్యాండమైజేషన్ ద్వారా పోలింగ్ సిబ్బందిని పోలింగ్ కేంద్రాలకు కేటాయించడం జరుగుతుందన్నారు. జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో అవసరమైన అన్ని మౌలిక సౌకర్యాలు కల్పించడం జరిగిందని , అవసరమైన ఫర్నీచర్ , క్యూ లైన్ల నిర్వహణకు బారీ కేటింగ్ , నీడ కోసం షామియానాలు మే 11 వ తేది నాటికి సిద్ధం చేయడం జరుగుతుందని , ఇప్పటికే పోలింగ్ కేంద్రాల వివరాలను పోటీలో వున్న అభ్యర్థులు ఇవ్వడం జరిగిందన్నారు. విభిన్న ప్రతిభావంతులకు , వృద్ధులకు పోలింగ్ కేంద్రాల వద్ద ప్రత్యేకమైన ఏర్పాట్లు చేయడం జరుగుతుందన్నారు. జిల్లాలో ఓటర్ స్లిప్ ల పంపిణీ పూర్తి చేయడం జరుగుతుందని , ఓటర్ జాబితా మార్కడ్ కాపీలను సిద్ధం చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ కార్యాలయం నుండి వచ్చిన పోలింగ్ మెటీరియల్ రిటర్నింగ్ అధికారులకు అందించడం జరిగిందని , ఈవియం లను డిస్ట్రిబ్యూషన్ సెంటర్ల నుండి పోలింగ్ కేంద్రాలకు తరలించడం జిపిఎస్ వాహనాలను సిద్ధం చేయడం జరిగిందన్నారు. జిల్లాలో 68 శాతం పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేస్తున్నామని , 372 క్రిటికల్ పోలింగ్ స్టేషన్లలో వెబ్ కాస్ట్ తో మైక్రో అబ్జర్వర్లను నియమిస్తున్నామన్నారు. ఈవియం ల కమీషనింగ్ పై పిఓ లతో పాటు సెక్టార్ అధికారులకు పూర్తిస్థాయిలో శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. అభ్యర్థుల ఖర్చులను వ్యయ పరిశీలకులు నిరంతరం పరిశీలించి నమోదు చేస్తున్నారని , ఇప్పటికే రెండు సార్లు వ్యయ పరిశీలకులు అభ్యర్థుల ఖర్చులను తనిఖీ చేయడం జరిగిందని, మే 11 వ తేది మూడవ సారి ఇన్స్పెక్షన్ నిర్వహించనున్నారన్నారు. అభ్యర్థుల ప్రచార కార్యక్రమాల్లో ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనలు జరుగకుండా పూర్తిస్థాయిలో నిఘా పెట్టి పర్యవేక్షిస్తున్నామని , ఎన్నికలకు రోజు 72 గంటల ముందు జిల్లాలో ఇతర ప్రాంతాల వ్యక్తులు ఉండకుండా హోటల్స్ , ఫంక్షన్ హాల్స్ , ఇతర వసతి కేంద్రాల్లో తనిఖీలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయడం జరుగుతుందన్నారు. పోలింగ్ రోజు ఎప్పటికప్పుడు నివేదికలు అందించేందుకు పీడీఎంఎస్ యాప్ పై ప్రిసైడింగ్ అధికారులకు , సెక్టార్ ఆఫీసర్లకు పూర్తిస్థాయిలో శిక్షణ అందించడం జరిగిందన్నారు. ఐజి సర్వ శ్రేష్ఠ త్రిపాఠి , జిల్లా ఎస్పీ తుషార్ డూడి మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికలకు లా అండ్ ఆర్డర్ మరియు సెక్యూరిటీకి సంబంధించి సాధారణ పోలింగ్ కేంద్రాలు , క్రిటికల్ పోలింగ్ కేంద్రాలకు నిర్దేశించిన విధంగా బందోబస్తు కల్పించడానికి ప్రణాళికలు రూపొందించడం జరిగిందన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనలపై కేసులు నమోదు చేసి ఎఫ్ఐఆర్ లు రిజిస్టర్ చేయడం జరిగిందన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అసిస్టెంట్ కలెక్టర్ ( ట్రైనీ ) పవర్ స్వప్నిల్ జగన్నాథ్ , జిల్లా రెవెన్యూ అధికారి పెద్ది రోజా, గుంటూరు పార్లమెంట్ నియోజకవర్గ సహాయక రిటర్నింగ్ అధికారి భీమారావు , ఐటీ నోడల్ అధికారి రఘు , ఈవియం మేనేజ్ మెంట్ నోడల్ అధికారి వేణుగోపాల్ పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమం చంద్రబాబుతోనే సాధ్యం



పెదకాకాని మేజర్ న్యూస్: రాష్ట్రం అభివృద్ధి తో పాటు ప్రజల సంక్షేమం రెండు చంద్రబాబు నాయుడుతోనే సాధ్యమవుతాయని తెలుగుదేశం పార్టీ నాయకులు సయ్యద్ మౌలాలి పేర్కొన్నారు బుధవారం మండల కేంద్రమైన పాతూర్ లో తెలుగుదేశం బిజెపి జనసేన ఉమ్మడి పొన్నూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ గుంటూరు పార్లమెంట్ ఉమ్మడి అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్ విజయాన్ని కాంక్షిస్తూ ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా రాష్ట్రం అభివృద్ధి పథంలో పయనించాలంటే మంచి విజన్ కలిగిన నాయకుడు అవసరమని దూరదృష్టి గల చంద్ర బాబు నాయుడుని గెలిపించు కోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అప్పుల పాలైన రాష్ట్రాన్ని తిరిగి గాడిలో పెట్టాలంటే సరైన సంస్కర్త అవసరమని సంస్కరణలకు మారుపేరైన చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రం తిరిగి అభివృద్ధి చెందుతుందని మౌలాలి పేర్కొన్నారు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు షేక్ అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ రాష్ట్రాన్ని ఐదేళ్లపాటు దోచుకొని దాచుకొని మరో శ్రీలంక గా తయారు చేశారని ఆర్థికంగా రాష్ట్రం నిలబడాలంటే ఆర్థిక క్రమశిక్షణ తప్పనిసరి అని పేర్కొన్నారు ప్రజలకు సంక్షేమ ఫలాలు అందిస్తూనే అభివృద్ధి సాధించగల నాయకుడిని ఎన్నుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు ప్రజలు విజ్ఞతతో ఆలోచించి తమ పవిత్రమైన ఓటును సైకిల్ గుర్తుపై వేసి కూటమి అభ్యర్థుల విజయానికి దోహదపడాలని కోరారు ప్రచారంలో షేక్ ఇస్మాయిల్ షేక్ సుభాని సాంబయ్య ఉమామహేశ్వర రావు షేక్ అహ్మద్ సయ్యద్ జిలాని షేక్ గఫూర్ షేక్ హుమాయున్లతో పాటు తెలుగుదేశం బిజెపి జనసేన కూటమి నాయకులు కార్యకర్తలు యువకులు పాల్గొన్నారు.

## సంక్షేమ పాలన కొన అంటే

# అంబటి మురళీకృష్ణను గెలిపించండి...





**పొన్నూరు మేజర్ న్యూస్ :** వైఎస్ఆర్సిపి అభ్యర్థులు అంబటి మురళి కృష్ణ మరియు కిలారీ వెంకట రోశయ్య లను గెలిపించాలని కోరుతూ అంబటి మురళీకృష్ణ కుటుంబ సభ్యులతో పాటు కౌన్సిలర్లు స్థానిక అంటారు22,24,26 వార్డులలో గురు వారం కౌన్సిలర్లు మొహమ్మద్ సలీమా బేగం గేరా కుమారి , నాయకులు దాసరి నారాయణరావు వీరు లతో కలిపి విస్తృత ప్రచారం చేపట్టారు.పొన్నూరు నియోజకవర్గ వైకాపా అభ్యర్థి అంబటి మురళీకృష్ణను భారీ మెజార్టీతో గెలిపించు కోవటం ద్వారా పట్టణ అభివృద్ధి తో పాటు సంక్షేమ పాలనకు బాటలు వేయాలని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వైయస్ జగన్మోహన్ రెడ్డి చేపట్టిన సంక్షేమ పథకాలను వివరిస్తూ తిరిగి వైయస్ జగన్మోహన్ రెడ్డి పాలన కొనసాగాలంటే వైకాపా అభ్యర్థి లను గెలిపించాలని వారు కోరారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే రాక్షస పాలన తిరిగి మొదలవుతుందని సంక్షేమ పథకాలను ఎత్తివేస్తారని వారు తెలిపారు. నారా చంద్రబాబు ఇచ్చిన హామీలు తుంగలో తొక్కుతారన్నారు .కల్లబొల్లి మాటలు వినవద్దని చెప్పిన పథకాలు ఏనాడు అమలు చేయలేదన్నారు. రాష్ట్ర భవిష్యత్తు బాగుండాలంటే తిరిగి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గెలిపించాలని వారి కోరారు. వైయస్ జగన్ మోహన్ రెడ్డి పాలనలో విద్య వైద్యం వ్యవసాయ

### కుటుంబ సభ్యుల ప్రచారం

రంగాలలో సమూలమైన మార్పులు తీసుకురావడం ద్వారా పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు విద్య వైద్యాన్ని దగ్గర చేయడంతో పాటు వ్యవసాయ రంగంలోని రైతులకు ,వ్యవసాయ కూలీలను ఆదుకున్నారని వారు అన్నారు. పేదలకు సంక్షేమ పాలన అందించిన ఏకైక ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అని వాడు తెలిపారు .పేదలకు సర్కారు బడుల ద్వారా ఇంగ్లీష్ విద్య, అమ్మ ఒడి ఉన్నత చదువులు చదివే విద్య పేద విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్, వసతి దీవన విదేశీ విద్య అందించడం ద్వారా వారి కృషిచేసిన ఏకైక ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అని పేర్కొన్నారు. మేనిఫెస్టోలో ప్రతిసారి పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు పెద్దపీట వేస్తూ సంక్షేమ



పథకాలను కొనసాగించడంతోపాటు వాటి స్థాయిని మరింత పెంచే విధంగా రూపొందించడం జరిగిందని వారు పేర్కొన్నారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన మేనిఫెస్టోలో ను ఒక బైబిల్ గా భగవద్గీతగా ఖురాన్ గా భావిస్తూ తప్పకుండా నూటికి నూరు శాతం అమలుపరిచే ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మాత్రమే అన్నారు. సచివాలయ వ్యవస్థ ఏర్పాటు చేసి వాలంటీర్ల ద్వారా సుపరిపాలన అందిస్తున్న వైఎస్ జగన్మోహన్ రెడ్డిని తిరిగి గెలిపించుకోవడం ద్వారా పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అమనవుతాయని వారు పేర్కొన్నారు. పేద బడుగు బలహీన వర్గాల వారికి మంచి జరుగుతుందన్నారు. ఈ నెల 13న జరిగే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే అంబటి మురళీకృష్ణ ఎంపీ అభ్యర్థి కిలారి వెంకట రోశయ్య లను గెలిపించుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో అంబటి మురళి కృష్ణ కుటుంబ సభ్యులు ప్రత్యూష, సందీప్ ,ప్రశాంతి లతోపాటు మాజీ కౌన్సిలర్లు మొహమ్మద్ సలీమా బేగం, గేరా కుమారి , బోయిన నాగరాజు షేక్ షఫయతుల్లా ,నాయకులు దాసరి నారాయణరావు, బొద్దులూరి రంగారావు, మిక్కిలి జాన్ , పుట్ల అనిల్ కుమార్ , షేక్ పీరు సాహెబ్ వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ముస్లింల సంక్షేమ పథకాలన్నీ టీడీపీతోనే సాధ్యం

### నరసరావుపేట టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థి ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

ముస్లిం సోదరులకు సంక్షేమ పథకాలన్నీ అందించడమనేది టీడీపీతేనే సాధ్యమని నరసరావుపేట టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థి ఎంపీ లావు శ్రీకృష్ణదేవ రాయలు అన్నారు. నరసరావుపేట పట్టణంలోని రావిపాడు రోడ్డులోని రావెల జ్ఞానేశ్వరరావు ఫంక్షన్ హాల్‌లో జరిగిన ముస్లిం సామాజిక వర్గానికి చెందిన ఇమామ్, మౌజన్‌ల ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎంపీ లావు శ్రీకృష్ణదేవ రాయలు మాట్లాడుతూ ఈ ప్రాంతానికి ఎవరైతే మంచి చేస్తారో వారికి మాత్రమే బలం చేకూరుస్తామని ముస్లిం మత పెద్దలు ముందుకు రావడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా వారికి



ధన్యవాదములు తెలియజేసారు. 2014 నుంచి 2019 వరకు తెలుగుదేశం పార్టీ ముస్లిం సోదరులకు ఎంతో లబ్ధి చేకూర్చిందని తెలియజేసారు. మళ్లీ ఇప్పుడు అధికారంలోకి వచ్చిన తర్వాత తెలుగుదేశం ప్రభుత్వం ముస్లిం సోదరులకు బడ్జెట్‌లో ప్రతి సంవత్సరం రూ.1000 నుంచి రూ.1500 కోట్ల నిధులను కేటాయిస్తామన్నారు. పేద ముస్లింలకు రూ.5 లక్షల వరకు వడ్డీ లేని రుణాలు అందజేయడంతో పాటు దుల్హన్ పథకం ద్వారా ఎటువంటి షరతులు లేకుండా రూ. లక్ష అందిస్తామని పేర్కొన్నారు. ముస్లిం యువతకు విద్య, ఉద్యోగాల్లో 4% రిజర్వేషన్ (ఏదైతే సుప్రీం కోర్టు పరిధిలో ఉందో) పట్ల కట్టుబడి ఉంటూ దానిని ముందుకు తీసుకెళ్తామన్నారు. అర్హులైన ఇమామ్, మౌజన్‌లు అందరికీ గౌరవ వేతనం అందజేస్తామని తెలియజేసారు. విదేశీ విద్య పథకాన్ని కొనసాగిస్తామన్నారు. ఒక్కో షాదీ ఖానా నిర్మాణానికి రూ.10 లక్షలు కేటాయించి మొత్తం 50 షాదీ ఖానాలను నిర్మిస్తామని వెల్లడించారు. మసీదుల పునర్నిర్మాణానికి అవసరమైన నిధులను కేటాయిస్తామన్నారు. ప్రతి రంజాన్‌కు ముస్లిం సోదరులకు తోఫా అందిస్తామని తెలియజేసారు. కార్యక్రమంలో నరసరావుపేట పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ముస్లిం సామాజిక వర్గానికి చెందిన ఇమామ్, మౌజన్‌లు పాల్గొన్నారు.

## భారీ ర్యాలీతో ప్రచారం నిర్వహించిన

# మురుగుడు లావణ్య

**దుగ్గిరాల, మేజర్ న్యూస్ :** వైసిపి పార్టీ అభ్యర్థి మురుగుడు లావణ్య



గురువారం ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో లావణ్య కు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ఈ ర్యాలీ పంచాయతీ కార్యాలయం పోలీస్ స్టేషన్ శివాలయం సెంటర్ స్టేట్ బ్యాంక్ మీదుగా గ్యాస్ కంపెనీ వరకు కొనసాగింది. ర్యాలీ అగ్రభాగంలో అభ్యర్థి మురుగుడు లావణ్య కాండ్రు కమల తో పాటు మండల ప్రజా ప్రతినిధులు పాల్గొనగా ప్రజలు జేజేలు కొడుతూ నినాదాలతో ప్రచారం కొనసాగింది. డప్పులు, బాంబులుతో ప్రచారం ఊరెత్తించారు ఈ ప్రచారంలో మండల వైసీపీ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లావణ్య మాట్లాడుతూ నన్ను మంగళగిరి నియోజకవర్గం నుండి భారీ మెజార్టీతో గెలిపించాలని జగన్మోహన్ రెడ్డిని తిరిగి ముఖ్యమంత్రిగా కొనసాగించాలని అందుకు ప్రజలందరూ వైసిపి పార్టీకి ఓటు వేయాలని కోరారు .సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందుతాయని లావణ్య అన్నారు .ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కాండ్రు కమల దుగ్గిరాల మండలంలోని ప్రజాప్రతినిధులు పార్టీ కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు..

## చంద్రబాబును నమ్మడమంటే చంద్రముఖిని నిద్ర లేపడమే

**- ప్రభుత్వ విప్ లేళ్ళ అప్పిరెడ్డి**



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

ఆకర్షణీయంగా ఉన్న చంద్రబాబు మేనిఫెస్టో హామీలు, కోటలు దాటుతున్న కూటమి మాటలు నమ్మి మళ్ళీ మోసపోవద్దని ప్రభుత్వ విప్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లేళ్ళ అప్పిరెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. బాబు బడాయి మాటలు నమ్మితే నట్టేట మునగడం ఖాయమని ఆయన స్పష్టం చేశారు. ఇది తాను చెబుతున్న మాట కాదని.. చరిత్ర చెప్పిన సత్యమని.. ఆయన వివరించారు. తెలుగుదేశం మోసపూరిత వాగ్దానాలకు అమాయకంగా ఆకర్షితులై ఇటీవల ఆ పార్టీ తీర్థం పుచ్చుకున్న 29వ డివిజన్‌లోని నల్లకుంటకు చెందిన పలువురు వైసీపీ కార్యకర్తలు జరిగిన పొరపాటును సరిదిద్దుకుని తిరిగి సొంత గూటికి చేరుకున్నారు. ప్రభుత్వ విప్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లేళ్ళ అప్పిరెడ్డి సమక్షంలో మళ్ళీ పార్టీ కండువాలు ధరించి తమ విశ్వసనీయతను చాటుకున్నారు. నల్లకుంటలోని భవనం బ్రహ్మారెడ్డి కాటన్ మిల్లులో స్థానిక కార్పొరేటర్ షేక్ రోషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ లేళ్ళ అప్పిరెడ్డి మాట్లాడుతూ, చంద్రబాబును నమ్మడం అంటే కొండచిలువ నోట్లో తలపెట్టడమే, చంద్రముఖిని నిద్ర లేపడమేనని పేర్కొన్నారు. చంద్రబాబు చెప్పేవన్నీ విఫల హామీలని విమర్శించారు. దీనిపై ప్రతి ఒక్కరూ ఆలోచన చేయాలని కోరారు. 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబు గతంలో తాను చెప్పినవేమీ అమలు చేసిన పాపాన పోలేదని ఆరోపించారు. కనీసం చంద్రబాబు పేరు చెబితే ఏ పేదవాడికైనా కూడా ఆయన చేసిన మంచి కానీ.. ఏదైనా ఒక స్కీమ్ కానీ.. గుర్తుకురావడం లేదంటేనే ఆయన మోసాలు, ఆయన పాలనను ఒక్కసారి అందరూ గుర్తుకు తెచ్చుకోవాలని సూచించారు. దానికి పూర్తి విరుద్ధంగా వైయస్ జగన్ తాను గత ఎన్నికల సమయంలో చెప్పిందే కాక చెప్పని అనేక ప్రజా ప్రయోజన కార్యక్రమాలు కూడా చేపట్టి సుపరిపాలన అందించారని లేళ్ళ అప్పిరెడ్డి వివరించారు. ఎక్కడా ఎప్పుడూ ఎవరూ కనీవినీ ఎరుగని రీతిలో విప్లవాత్మకమైన సంస్కరణలు ప్రవేశపెట్టి, కులం, మతం, ప్రాంతం, పార్టీలకు అతీతంగా అర్హతే ప్రామాణికంగా అన్ని వర్గాల ప్రజలకు నగదు బదిలీ పథకం ద్వారా నేరుగా లబ్ధి చేకూర్చుతూ ప్రతి పేదవాడి మోములో చిరునవ్వులు చూడడం కోసమే ముఖ్యమంత్రి వైయస్ జగన్ చిత్తశుద్ధితో కృషి చేశారని కొనియాడారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని ఎన్నికల సంగ్రామంలోకి ఎక్కుపెట్టిన బాణంలా దూసుకెళ్ళి దుష్ట కూటమికి తగిన గుణపాఠం నేర్పించాలని లేళ్ళ అప్పిరెడ్డి పిలుపునిచ్చారు.సొంత గూటికి చేరిన వారిలో గోగుల వీరాంజి, వేముల గోపి, దేవళ్ళ రాజు, గోగుల వెంకట్, మేడిశెట్టి వంశీ, మాడుగుల చిన్నబాబు, మాడుగుల జోజిబాబు, నాగరాజుతో పాటు నల్లకుంటకు చెందిన 50 కుటుంబాలకు చెందిన వారు ఉన్నారు.

# అధికారంలోకి రాగానే అభివృద్ధి మొదలు

మొహమ్మద్ నసీర్



**గుంటూరు, మేజర్ న్యూస్ :** గురువారం గుంటూరు గడ్డిపాడు లో జరిగిన ఎన్నికల ప్రచారంలో టీడీపీ గుంటూరు నగర అధ్యక్షులు డేగల ప్రభాకర్ గుంటూరు తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి మొహమ్మద్ నసిర్ పాల్గొన్నారు రాష్ట్రంలో కూటమి అధికారంలోకి రాగానే గుంటూరు తూర్పు నియోజకవర్గం అభివృద్ధి చేస్తామని, వైసీపీ ప్రభుత్వంలో పేదవాడికి కలగా ఉన్న ఇళ్ల పట్టాల ను ఇప్పిచ్చి వారి కళలను సహకారం చేస్తానని గుంటూరు తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి మొహమ్మద్ నసిర్ అన్నారు. గురువారం గడ్డిపాడు లో జరిగిన ఎన్నికల ప్రచారంలో మొహమ్మద్ నసిర్ మాట్లాడుతూ ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన జగన్ రాగానే ప్రజాధనంతో నిర్మించిన ప్రజావేదికను కూల్చి వేశాడని, పేదలకు పెట్టుడు అన్నం పెట్టే, అన్నా క్యాంటీన్లను మూసి వేశాడని ఆవేదనను వ్యక్తం చేశారు. అమరావతి రాజధానిని, ఇక్కడి నుండి తరలించకుండా అభివృద్ధి చేసుంటే ఎంతోమందికి ఉపాధి లభించేదని యువత ఇతర రాష్ట్రానికి పోకుండా ఆంధ్ర రాష్ట్రంలోనే ప్రముఖ పరిశ్రమంలో పనిచేసేవారని అన్నారు.జగన్ రెడ్డి బట్టలను నొక్కుతూ పేద ప్రజల జీవితాలను రోడ్డున పడేశారని పేర్కొన్నారు. అనాలోచిత నిర్ణయాల వల్ల సామాన్య ప్రజల జీవితాలతో జగన్ రెడ్డి చలగాటం ఆడాలని మండిపడ్డారు.జగన్ రెడ్డిని ఇంటికి సాగనంపితేనే రాష్ట్రం బాగుపడుతుందని ప్రజల జీవితాలు బాగుపడతాయని పేర్కొన్నారు. తెలుగుదేశం హయాంలో చంద్రన్న ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాలను జగన్ రెడ్డి తుంగలో తొక్కారని మండిపడ్డాడు. 13న జరిగే ఎన్నికల్లో ప్రతి ఒక్కరు సైకిల్ గుర్తుపై ఓటు వేసి రాష్ట్ర అభివృద్ధికి పిల్లల భవిష్యత్తుకు నాంది పలకాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మోహిద్దిన్, అజ్గార్ అలీ, కోటేశ్వరరావు, శోభన్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

## తెదేపా, వైకాపా శ్రేణుల ఘర్షణ..

### కుంకలగుంటలో పోలీసుల బందోబస్తు

**గుంటూరు, మేజర్ న్యూస్ :** జిల్లాలోని నకరికల్లు మండలం కుంకలగుంటలో తెదేపా, వైకాపా శ్రేణుల మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. తెదేపా నేతల ఇళ్ల వద్దకు వచ్చిన వైకాపా వర్గీయులు కవ్వింపు చర్యలకు పాల్పడ్డారు. తెదేపా నేత కనుమూరి బాజి చౌదరి లక్ష్యంగా ఈ కుట్ర చేశారు. వైకాపా నేతల కవ్వింపు చర్యలను తెదేపా కార్యకర్తలు తిప్పికొట్టారు. దీంతో ఇరు పార్టీల నేతల మధ్య ఘర్షణ జరిగింది. పోలీసులు ఇరువర్గాలను చెదరగొట్టి గ్రామంలో పికెట్ ఏర్పాటు చేశారు. ఓటమి భయంతోనే వైకాపా కుట్రలకు పాల్పడుతోందని కనుమూరి బాజి చౌదరి ఆరోపించారు.

**గురజాలలో తెదేపా సీనియర్ నేతపై దాడి**

పల్నాడు జిల్లా గురజాల మండలం చర్లగుడిపాడులో తెదేపా సీనియర్ నేత పోట్ల లక్ష్మీనారాయణపై వైకాపా మూకలు దాడి చేశారు. బుధవారం రాత్రి గ్రామంలో కాసు మహేశ్ రెడ్డి పర్యటన అనంతరం వైకాపా శ్రేణులు రెచ్చిపోయాయి. ఈ ఘటనలో తీవ్ర గాయాలైన లక్ష్మీనారాయణను చికిత్స నిమిత్తం గురజాల ఆసుపత్రికి తరలించారు.

## నవీన్ రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం



**గుంటూరు రూరల్, మేజర్ న్యూస్:** గుంటూరు రూరల్ మండలం జొన్నలగడ్డ గ్రామంలో వైసీపీ అభ్యర్థి బలసాని కిరణ్ కుమార్ కు మద్దతుగా గ్రామానికి చెందిన మాజీ వాలంటీర్లు గురువారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మాజీ ఉపసర్పంచ్ వంగా నవీన్ రెడ్డి ఆధ్వర్యంలో కరపత్రాలను పంపిణీ చేశారు. వచ్చే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి కిరణ్ కుమార్ ని, అలాగే ఎంపీ అభ్యర్థి కిలారి రోశయ్యను గెలిపించాలని కోరారు.

# ఇప్పటిదాకా ఒక లెక్క, ఇక నుంచి మరో లెక్క





- జగన్ ప్రభుత్వానికి పెమ్మసాని హెచ్చరిక
- తెనాలి ఎన్నికల పర్యటనలో పెమ్మసాని, మనోహర్

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

'రౌడీయిజాలు, గల్లీ గల్లీలో గంజాయి విక్రయాలు ఇకనైనా ఆపేయాలి. వచ్చేది టిడిపి ప్రభుత్వం అన్యాయం అరాచకాలపై ఉక్కు పాదం మోపుతుంది.ఇప్పటిదాకా ఒక లెక్క ఇకనుంచి మరో లెక్క.' అని గుంటూరు పార్లమెంట్ టిడిపి అభ్యర్థి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ వ్యాఖ్యానించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా తెనాలిలోని ఐతానగర్ నుంచి గుంటూరు పార్లమెంట్ టిడిపి అభ్యర్థి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ తన పర్యటనను గురువారం ప్రారంభించారు. తెనాలి నియోజకవర్గం కూటమి అభ్యర్థి నాదెండ్ల మనోహర్ తో కలిసి చేపట్టిన పర్యటనలో స్థానికులతో మాట్లాడుతూ ముందుకు సాగారు. పెమ్మసాని చంద్రశేఖర్: మాట్లాడుతూ జాబ్ క్యాలెండర్ ఇస్తానని చెప్పి అధికారంలోకి వచ్చిన జగన్ ప్రతి ఏటా జాబ్ విషయం మర్చిపోయి సాక్షి కేలండర్ విడుదల చేస్తున్నారు. రాజధాని ప్రాంతాన్ని స్మశానం అని వ్యాఖ్యానించిన జగన్, ఆ పార్టీ నాయకులు ఆ స్మశానంలో పేదలకు ఇళ్ల పట్టాలు ఎందుకు ఇచ్చారు? అంటే పేదలను కాటికాపరులుగా భావించటం మీ ప్రభుత్వం ఉద్దేశమా? అబద్ధాలు చెప్పి, చెప్పి.. నిజం అంటే ఏంటో కూడా జగన్ మర్చిపోయారు. పొద్దున లెగిస్తే నా ఎస్సీలు, నా ఎస్టీలు అంటూ జగన్ ప్రచారం చేసుకుంటారు. మరి ఒక దళిత డ్రైవర్ ను వైసిపి నాయకులు చంపితే ఎందుకు ఊరుకున్నారు? ఒక దళిత వైద్యుడు మాస్క్ అడిగాడు అన్న కోపంతో అతని ప్రాణాలు పోయేవరకు హింసించారు. ఇదేనా ఎస్సీ, ఎస్టీలకు వైసీపీ ప్రభుత్వంలో దక్కే విలువ? పేరుకు మాత్రం బీసీలకు కార్పొరేషన్ ఏర్పాటు చేసిన జగన్ ప్రభుత్వం కనీసం ఆ కార్పొరేషన్ కార్యాలయాల్లో కూర్చోడానికి కుర్చీ కూడా ఇవ్వలేకపోతున్నారు. జగన్ ప్రభుత్వంలో మంచినీళ్లు దొరుకుతున్నాయో లేదో గాని, ప్రతి గల్లీలో గంజాయి మాత్రం దొరుకుతుంది. ఈ జగన్ ప్రభుత్వానికి ఒకటే చెబుతున్నాను. ఇప్పటిదాకా ఒక లెక్క, ఇకనుంచి ఇంకో లెక్క ఉంటుంది. రౌడీయిజం చేసే వాళ్లకు, గంజాయి విక్రేతలపై మా ప్రభుత్వం ఉక్కు పాదం మోపబోతుంది. ప్రభుత్వ శాఖల్లో చాలామంది అధికారులు ఈ ప్రభుత్వానికి వంత పాడుతున్నారు. పాస్ పుస్తకాలపై జగన్ బొమ్మ వేసుకోవడంపై ఆ ప్రభుత్వం ఆంతర్యం ఏంటో అర్థం కావడం లేదు. మహా అయితే గడిచిన ఐదేళ్లు మాత్రమే ఉండే జగన్, ప్రజలు జీవితాంతం వాడుకోవాల్సిన పాస్ పుస్తకాలపై ఫోటోలు ఎందుకు వేసుకోవలసి వచ్చిందని ప్రశ్నించారు. నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చిన వారంలోనే గంజాయి విక్రయాలను అరికడతాం. తెనాలిలో ఇదివరకు ఎప్పుడూ లేనివిధంగా రౌడీయిజం, గంజాయి విక్రయాలు మితిమీరి పోయాయి. ఈ పర్యటనలో మాజీ మంత్రి నన్నపనేని రాజకుమారి, మాజీ ఎమ్మెల్యే ఉండవల్లి శ్రీదేవి, టిడిపి తెలంగాణ నాయకులు నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పేదవాడి భవిష్యత్తు బాగు టీడీపీతోతోనే సాధ్యం



మొహమ్మద్ నసీర్

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

బుధవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా గుంటూరు తూర్పు నియోజకవర్గం 50వ వార్డులో శారదా కాలనీ లో రోడ్ షోలో తాడికొండ ఎమ్మెల్యే ఉండవల్లి శ్రీదేవితో గుంటూరు తూర్పు నియోజకవర్గం కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి మొహమ్మద్ నసిర్ రోడ్ షోలో పర్యటించారు శారదా కాలనీ ప్రజలు ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి నసీర్ మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర ప్రజలు భవిష్యత్తు బాగుపడాలంటే చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రి కావాలన్నారు. పేద ప్రజలకు అందరికీ ఉపయోగపడేలా ఉమ్మడి పార్టీలతో కలిసి ప్రజా మేనిఫెస్టోను రూపొందించారు. మేనిఫెస్టోలో ఉన్న సూపర్ సిక్స్ ప్రయోజనాలను ప్రజలకు వివరిస్తూ గుంటూరు తూర్పులో పదేళ్లలో అసమర్ధత ఎమ్మెల్యే ముస్తఫా ప్రజలను ప్రజా సమస్యలను పట్టించుకోకుండా గాలికి వదిలేసి తన కుటుంబ సంపద పెంచుకోవడానికి ప్రజా ఆస్తులని కబ్జా చేసుకుంటూ ప్రజలను మోసం హాలో చేస్తున్నాడు ఎమ్మెల్యే . నెల రోజుల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చాక మహిళలకు అమలు చేయబోయే సంక్షేమ పథకాలు గురించి వివరించారు. చంద్రబాబు గారు సంక్షేమం అభివృద్ధి ధ్యేయంగా మేనిఫెస్టో తయారు చేశారని తెలిపారు. మరో రెండు నెలల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాబోతుందని.. ఇక జూన్ నెల నుండి మహిళలందరూ ఉచిత బస్సు ప్రయాణం చేసే విధంగా చంద్రబాబు అవకాశం కల్పించనున్నారని తెలిపారు. అలాగే అందరికీ ఆర్థిక భారం తగ్గించేందుకు ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇవ్వనున్నారు. ప్రతి కుటుంబంలో ఎంత మంది పిల్లలు ఉంటే అంత మందికి ఏడాదికి 15000 చొప్పున తల్లికి వందనం పథకం ద్వారా చంద్రబాబు అందించ బోతున్నారని తెలియజేశారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించే చంద్రబాబు నాయుడు గారిని ముఖ్యమంత్రి చేసుకునేందుకు సైకిల్ గుర్తుపై ఓటు వేసి కూటమి అభ్యర్థులైన తమను, పెమ్మసాని చంద్రశేఖర్ గారిని భారీ మెజారిటీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పోవరపు భారతి, క్లస్టర్ మహంకాళి నరసింహారావు, పఠాన్ బాజీ, జనసేన నాయకురాలు బిట్రగుంట్ల మల్లికా, ఇతర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# కూటమి ధర్మం ప్రకారం గళ్లా మాధవిని గెలిపించాలి : పవన్ కళ్యాణ్

**గుంటూరు, మేజర్ న్యూస్ :** కూటమి ధర్మం ప్రకారం గుంటూరు పశ్చిమలో గళ్ళా మాధవిని గెలిపించాలని, అమె గెలపు నా చెల్లెలి గెలుపేనని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పిలుపునిచ్చారు. గురువారం తనను కలిసిన గళ్ళా మాధవిని ఆయన అభినందించారు. గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో కూటమి అభ్యర్థిగా తెలుగుదేశం నుండి మాధవి పోటీచేస్తున్నారని, జనసైనికులు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించి మాధవిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కూటమి ధర్మం ప్రకారం మద్దతు ఇవ్వాలని కోరారు. ఇప్పటికే వైసిపి ఓటమి ఖాయం అయిందని తెలిపారు. అన్ని చోట్ల జనసేన నాయకులు తెలుగుదేశం, బిజెపి నాయకులు కూడా మరింత మెజార్టీ కోసం కృషి చేయాలని కోరారు. గుంటూరు జిల్లా మొత్తంలో కూటమి తరుపున పోటీ చేస్తున్న వారిలో మాధవి ఒక్కరే మహిళని అన్నారు. ఆమె ధైర్యం, వ్యక్తిత్వం మరువలేనివని పేర్కొన్నారు. ఇటీవల చంద్రబాబు పర్యటనలో తాను మాధవిని చూసి ఆశ్చర్యపోయాయని వివరించారు. అటువంటి వారు గెలిస్తే రౌడీమూకను, కబ్జాదారులను తరిమి కొట్టచ్చని పేర్కొన్నారు. గుంటూరు జిల్లాలో పోటీచేస్తున్న వారిలో వైసిపి తరుపున గుంటూరు పశ్చిమ నుండి పోటీచేస్తున్న అభ్యర్థి తొలి మాట, మధ్యలో మాట ఇప్పుడు ఎలా మాట మార్చారో ఓటర్లు గమనించాలని సూచించారు. పూటకోమాట మాట్లాడే వ్యక్తులను గెలిపిస్తే అభివృద్ధి జరగదని, మాటమీద నిలబడే వ్యక్తులను గెలిపించుకుంటే గుంటూరులో శాంతి సామరస్యం ఉంటుందని కోరారు. కేసులు పెట్టి భయపెట్టాలని చూస్తే ఎవరూ భయపడిపోరని పేర్కొన్నారు.

## ఫ్యాన్ గుర్తు పై ఓటు వేసి అభివృద్ధి కి సహాకరించండి



నూజండ్ల, మేజర్‌న్యూస్
మండలంలోని జంగాలపల్లి, అప్పాపురం గ్రామంలో ఎన్నికల ప్రచారం లో భాగంగా గ్రామాలోని ప్రధాన వీధుల్లో తిరుగుతూ ప్రజలను ఉద్దేశించి ప్రసంగించిన వినుకొండ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బొల్లా బ్రహ్మనాయుడు వారితో పాటు మండల, గ్రామ స్థాయి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జీవి ని గెలిపించేది మహిళా ఓటర్లే: గోనుగుంట్ల లీలావతి



వినుకొండ, మేజర్‌న్యూస్
నియోజకవర్గంలో కూటమి అభ్యర్థి జీవీ ఆంజనేయుల్ని గెలిపించబోఏది మహిళా ఓటర్లే అని కూటమి అభ్యర్థి జీవి ఆంజనేయులు సతీమణి లీలావతి అన్నారు.ఆమె జీవి కి మద్దతుగామండలం లోని పెరుమాళ్ళపల్లి గ్రామంలో ఇంటింటికి తిరిగి విస్తృతస్థాయిలో ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మద్యం మహమ్మారి కారణంగా నష్ట పోయిన కుటుంబాలు, సంక్షేమ పథకాల్లో కోతలు, ఇప్పుడు కూటమి మేనిఫెస్టో ద్వారా వారికి కలగనున్న ప్రయోజనాలతో పాటు ఇన్నేళ్లుగా జీవీ మీద పెంచుకున్న నమ్మకాలే తమ గెలుపు ధీమాకు కారణం అని ఆమె అన్నారు.ఇంటింటికీ తిరిగి తెలుగుదేశం సూపర్ సిక్స్ పథకాలపై అవగాహన కల్పించి సైకిల్ గుర్తుపై ఓటేసి జీవీ ఆంజనేయులును, లావు శ్రీకృష్ణదేవరాయలును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ఇలా ఏ వర్గాన్ని తీసుకున్నా మహిళలకు ఇప్పుడు వైకాపా ప్రభుత్వంలో అందుతున్న ప్రయోజనాల కంటే కూటమి ప్రభుత్వంతో కలిగే మేలే అధికమన్నారు.మరీముఖ్యంగా ప్రతి ఇంటికి కుళాయి ద్వారా ఉచిత మంచినీటి సరఫరా వంటి హామీల విలువ ఏమిటో పల్నాడు జిల్లా మహిళలకు మరింత బాగా తెలుసన్నారు.సూపర్ సిక్స్ హామీలు మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకోవడానికి, ఆత్మగౌరవంతో సాధికారిత వైపు అడుగులు వేసేందుకు సహాయంగా ఉంటాయనీ ఈ సందర్భంగా తెలిజేశారు. ఆమె వెంట నాయకులు కార్యకర్తలు ఉన్నారు.



# ఆశీర్వదించండి.. మరింత అభివృద్ధి చూపిస్తాం

### నంబూరు వసంతకుమారి







పెదకూరపాడు, మేజర్‌న్యూస్
ఐదేళ్లలో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసిన తనను ప్రజలు ఆదరించి ఆశీర్వదిస్తే మరింత అభివృద్ధి చేసి చూపిస్తానని పెదకూరపాడు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు సతీమణి వసంత కుమారి అన్నారు. పెదకూరపాడు మండలం పెదకూరపాడు లో నంబూరు వసంత కుమారి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామంలో ప్రతి ఇంటికి సంక్షేమం అందడంతో పాటు.. అభివృద్ధి కూడా జరగడంతో గ్రామస్థులు సంతోషంగా నంబూరు వసంత కుమారి కి స్వాగతం పలికారు. బాణా సంచా పేలుస్తూ.. పూలతో తమ అభిమానాన్ని చూపించారు. వందలాదిగా తరలివచ్చిన గ్రామస్తులు నంబూరు వసంత కుమారి కి తమ మద్దతు తెలిపారు. మళ్లీ జగన్ సీఎం కావాలని.. ఎమ్మెల్యేగా శంకరరావు గెలవాలని ఆకాంక్షించారు.ఈ నెల 13న జరిగే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి , ఎమ్మెల్యే ,ఎంపీ అభ్యర్థి అనిల్ కుమార్ యాదవ్ ని గెలిపించాలని కోరారు.

## టిడిపి గెలుపు ..అభివృద్ధికి మలుపు: జీడీసీ బ్యాంక్ మాజీ డైరెక్టర్ వరప్రసాద్





పెదకూరపాడు, మేజర్‌న్యూస్
రాష్ట్రంలో జరగబోవు ఎన్నిక లో తెలుగుదేశం పార్టీ గెలుపు అభివృద్ధికి మలుపుగా మారనుందని జి డి సి సి బ్యాంక్ మాజీ డైరెక్టర్ వరప్రసాద్ పేర్కొన్నారు. పెదకూరపాడు లోని 9 వార్డుల్లో పెదకూరపాడు నియోజకవర్గ ఓటమి ఉమ్మడి అభ్యర్థి భాష్యం ప్రవీణ్ గెలుపు కోసం ప్రచారం నిర్వహించారు ఇందులో భాగంగా ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలకు అందించబోయే సూపర్ సిక్స్ పథకాల కరపత్రాలను పంచి పెట్టారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐదు సంవత్సరాల కాలంలో రాష్ట్రం అభివృద్ధిలో తిరుగమానం వైపు సాగుతుందన్నారు విజన్ ఉన్న నాయకుడు నారా చంద్రబాబు నాయుడు అని ఆయన ముఖ్యమంత్రి చేసుకోవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు కానీ విని ఎరుగని రీతిలో మహిళలకు లబ్ధి చేకూర్చే లా సూపర్ సిక్స్ పథకానికి శ్రీకారం చుట్టి మేనిఫెస్టోలో చేర్చారన్నారు ఈ కార్యక్రమంలో టిడిపి బిజెపి జనసేన నాయకులు కార్యకర్తలు అభిమానులు పాదయాత్రను పాల్గొని ప్రచారం నిర్వహించారు

## జీవిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలి: పేరు పోగు వెంకటేశ్వరరావు



వినుకొండ, మేజర్‌న్యూస్
నియోజకవర్గ కూటమి అభ్యర్థి జీవి ఆంజనేయులు అత్యధిక మెజార్టీతో గెలిపించాలని రాష్ట్ర మాదిగ సంఘాల జేఏసీ పేరు పోగు వెంకటేశ్వరరావు మాదిగలకు పిలుపునిచ్చారు.ఆయన గురువారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీలకు చెందిన 27 పథకాలను రద్దు చేసిన వైఎస్ జగన్మోహన్ రెడ్డిని ఎన్నికల్లో ఓడించాలన్నారు.దళితులపై దాడులు జరుగుతున్న వారికి అండగా నిలబడకుండా నేరస్తులకు కొమ్ము కాస్తూ దళితుల జీవితాలతో చెలగాట మాడుతున్న వైఎస్ జగన్ ఓడించి ఇంటికి పంపాలని పిలుపునిచ్చారు.చంద్రబాబును ముఖ్యమంత్రిని చేస్తేనే దళితులకు రక్షణగా ఉంటుందని ఉద్యోగం ఉపాధి అవకాశాలు వస్తాయని తెలిపారు. తెలుగుదేశం కూటమి గెలుపు పై మాదిగల తో పాటు ఎస్సీ,ఎస్టీ,బీసీ మైనార్టీ వర్గాల ప్రజలు గ్రామాల మండల స్థాయిలో ప్రచారం చేయాలని కోరారు. ఈనెల 13వ తారీఖున జరుగుతున్నటువంటి ఎన్నికల్లో వినుకొండ తెలుగుదేశం, బిజెపి,జనసేన బలపరిచిన ఉమ్మడి అభ్యర్థి జీవీ ఆంజనేయులు గారిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. తెలుగుదేశం కూటమికి మా దిగల మద్దతు ఉంటుందని తెలియజేశారు. చంద్ర బాబు గెలుపే మాదిగల గెలుపుగా భావించి గెలుపే లక్ష్యంగా మాదిగలు అన్ని వర్గాల ప్రజలు పని చేయాలి అని ఈ సందర్భంగా కోరారు.ఈ సమా వేశంలో వేజండ్ల సుబ్బారావు,నవ్య,మాదిగ చర్మకార సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వనం నాగేశ్వర రావు,బేడ బుడగ జంగం రాష్ట్ర అధ్యక్షులు పాల్గొన్నారు.

# టీడీపీ మద్దతు తెలిపితే అసభ్యంగా పోస్టులు పెట్టడం అమానుష్యం: శిరీషాబాయ్

వినుకొండ, మేజర్‌న్యూస్
ప్రచారంలో పాల్గొంటే అసభ్యంగా పోస్టులు పెట్టడం అమానుష్యమని గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు శిరీష బాయ్ అన్నారు.ఆమె గురువారం తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ మాస్ సొంత గ్రామమైన బొల్లాపల్లి మండలం గంగుపల్లి తండ గ్రామం లో తెలుగుదేశం పార్టి జీవి ఆంజనేయులుకి మద్దతుగా ప్రచారం లో పాల్గొన్నందుకు వైసిపి సోషల్ మీడియా పేటియం బ్యాచ్ మహిళ నని చూడకుండా వైసిపి సోషల్ మీడియా లో అసభ్యంగా పోస్ట్ పెట్టడం చాలా బాధాకరమన్నారు.జీవి ప్రచారంలో పాల్గొన్నందుకుగెస్ట్ హౌస్ పాప అని పోస్ట్ చాలా బాధాకరమన్నారు.అసభ్యకరంగా పోస్ట్ చేసిన చేసిన వైసిపి సోషల్ మీడియా పై జిల్లా ఎస్పీ ఆఫీసు లో కంప్లైంట్ ఇచ్చానని ఆమె తెలిపారు.తన తండ్రి అంత వయసున్న వ్యక్తికి గెలుపు కోసం ప్రచారంలో పాల్గొనడం తప్పు అని వైసిపి సోషల్ మీడియాని Atul నీలాదీశారు.పోస్ట్ చేసిన వ్యక్తుల పై ఎస్పీ, యస్.టీ కేసు నమోదు చేయాలని ఆమె డిమాండ్ చేశారు.



# కూటమి వైపే ప్రజలు: అరవింద బాబు





నరసరావుపేట, మేజర్‌న్యూస్

కూటమి వై పేట ప్రజలు మొగ్గు చూపుతున్నారని అరవింద్ బాబు అన్నారు.కారు చీకట్లోనూ కాక రేపేలా కూటమి నేతల ఎన్నికల ర్యాలీనరసరావుపేటలో కూటమి నాయకుల ఎన్నికల ప్రచారంపై ప్రజల్లో చర్చగెలిచేది కూటమే...ముఖ్యమంత్రి చంద్రబాబేనని నిర్ధారించేసిన ప్రజలుప్రజల జీవితాల్లో వెలుగులు నింపేలా సూపర్ సిక్స్ అమలు చేస్తామని హామీకారు చీకట్లలో సాగిన ఎన్నికల ప్రచారం నరసరావుపేట రాజకీయాల్లో కాక రేపింది.చిమ్మ చీకట్ల మధ్య వేలాది మంది ప్రజలు,నాయకులతో కలిసి ఎన్డీఏ కూటమి నేతలు డా??చదలవాడ అరవింద బాబు,లావు శ్రీకృష్ణ దేవరాయలు,సయ్యద్ జీలని,రంగిశెట్టి రామకృష్ణ ఎన్నికల ప్రచారం హెూరెత్తింది.ముఖ్య అతిథిగా హాజరైన వంగవీటి రాధను ఘన స్వాగతం పలికారు.అనంతరం నిర్వహించిన రోడ్ షో ప్రత్యర్థులకు షాకిస్తూ మందుకు సాగింది.ఎన్డీఏ కూటమిని ఎద్దేవా చేస్తున్న జగన్ రెడ్డీ.. కూటమిగా ఏర్పడింది ఎన్డీఏ నేతలు మాత్రమే కాదు.. ప్రజలు కూడా కూటమి కట్టారని నేతలు హెచ్చరించారు.జగన్ రెడ్డిని గద్దె దించి ప్రజాప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు కూటమిగా జతకట్టారన్నారన్నారు. అన్ని వర్గాల ప్రజలు కూటమితో జతకట్టారని తెలిపారు. ఎన్నికల్లో గెలిచేది కూటమే.. ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసేది చంద్రబాబు నాయుడేనన్నారు.నవరత్నాల పేరుతో రాష్ట్రాన్ని సొంతం నాశనం చేసిన జగన్ రెడ్డిని నమ్మేందుకు ప్రజలు పిచ్చోళ్లు కాదన్నారు.అప్పుల తిప్పలు, దాడులు,దౌర్జన్యాలు తప్ప ఐదేళ్ల జగన్ రెడ్డి పాలనలో సాధించిందేంటని ప్రశ్నించారు.సూపర్ సిక్స్ పథకాలతో పాటుగా.. అభివృద్ధిని పరుగులు పెట్టించి, సంపద సృష్టించి ఆ సంపదను ప్రజలకు పంచడమే ఎన్డీఏ కూటమి లక్ష్యం అని నేతలు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో నల్లపాటి రాము,వేల్పుల సింహాద్రి యాదవ్,కపిలవాయి విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వాహనం ఢీకొని గేదె మృతి



నూజెండ్ల, మేజర్‌న్యూస్

జాతీయ రహదారిపై గుర్తు తెలియని వాహనం ఢీకొని పాడి గేదె మృతి చెందింది. మండలంలోని టీ అన్నవరం గ్రామానికి చెందిన భీమానందం బాలకోటయ్య అనే రైతుకు చెందిన పాడి గేదె మృతి గురువారం చెందింది.గ్రామ శివారులో గల పొలంలోకి మేతకోసం వెళుతుండగా గుర్తుతెలియని వాహనం వేగంగా వచ్చి ఢీకొట్టింది. దీంతో గేదె అక్కడికక్కడే మృతి చెందింది. చనిపోయిన గేద విలువ సుమారు 60,000 రూపాయలు ఉంటుందని బాధితుడు తెలిపాడు.

# సుబ్రహ్మణ్యం కారు ధ్వంసం ముమ్మాటికీ టీడీపీ చర్యే

కారంపూడి, మేజర్‌న్యూస్

కారంపూడి మండల వైసీపీ అధ్యక్షులు కొంగర. సుబ్రహ్మణ్యం కారు ధ్వంసం ముమ్మాటికీ టీడీపీ చర్యేనని ఎంపీపీ బొమ్మిన. సావిత్రి అల్లయ్య, జడ్పీటీసీ షఫీ అన్నారు. గురువారం వారు మీడియాతో మాట్లాడుతూ ఓటమి భయంతో టీడీపీ నాయకులు ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారని ప్రశాంతంగా ఉన్న మాచర్లకు బ్రహ్మారెడ్డి టీడీపీ ఇంచార్జిగా వచ్చిన తరువాత నియోజకవర్గంలో టీడీపీ అరాచకాలు ఎక్కువ అయిపోయాయని వారు అన్నారు. అనం తరం వక్ఫ్ బోర్డు చైర్మన్ అక్బర్ జానీ భాషా మాట్లా డుతూ కారు అద్దాలు ధ్వంసం చేసినంత మాత్రాన వైసీపీ నాయకులు బయపడరని త్వరలోనే ఓటు ద్వారా ప్రజలు టీడీపీకి బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని అయన అన్నారు. ఇలాంటి చర్యల వలన టీడీపీ వారు త్వరలోనే తగు మూల్యం చెల్లించుకో వలసి వస్తుందని ఈ సందర్భంగా అయన అన్నారు. అనంతరం మండల పార్టీ అధ్యక్షులు కొంగర. సుబ్ర హ్మణ్యం మాట్లాడుతూ రాజకీయంగా నన్ను ఎదురు కోలేక తెలుగుదేశం పార్టీ వారు ఇలాంటి నిచ్చ రాజకీయలకు పాల్పడు



తున్నారని ఇలాంటి చర్యల వల్ల తను బయపడ తాను అనుకోవడం తెలుగుదేశం వారి భ్రమ అని కారు అద్దాలు ధ్వంసం చేయడం కాదు దమ్మ్ముంటే టీడీపీ వారు ప్రజాక్షేత్రంలో గెలవలేగాని ఇలాంటి పనికిమాలిన పనులు చేయడం ప్రజలు గమనిస్తున్నారని త్వరలోనే వారికీ బుద్ధి చెప్పడం జరుగుతుందని అయన అన్నారు. ఈ సమావేశంలో వైసీపీ యువజన విభాగం నాయకులు చిలుకూరి. చంద్రశేఖర్ రెడ్డి, మిరియాల వైసీపీ నాయకులు కొమ్మిరెడ్డి. ఎర్రగురువారెడ్డి, మాజీ జడ్పీటీసీ వలపా. బాలస్వామి, సచివాలయ కన్వీనర్ అల్లు. వెంకటేశ్వరరెడ్డి, చల్లా. ప్రసాద్, జొన్నలగడ్డ. శ్రీను, ఎస్టీ సెల్ అధ్యక్షులు పాలకీర్తి. బాలకృష్ణ, గుండెబోయిన. శివ, మర్రి. శేషయ్య, దొంత. అంజి, మీరా, పొందుగుల. శ్రీను తదితర వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఓటర్లు గుర్తింపు కార్డు తప్పనిసరిగా తీసుకురావాలి: ఆర్వో శ్యాం ప్రసాద్

మాచర్ల, మేజర్‌న్యూస్

ఈనెల 13న జరిగే ఎన్నికలలో ఓటు వేసే ప్రతిఒక్కరూ తప్పనిసరిగా ఫోటోతో ఉన్న ప్రభుత్వ గుర్తింపు కలిగిన ఒరిజినల్ ఐడి కార్డు తప్పనిసరిగా వెంటబెట్టుకుని తీసుకురావాలని ఆర్ఓ,జాయింట్ కలెక్టర్ ఏ.శ్యాం ప్రసాద్ తెలిపారు. గురువారం ఆయన విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేసి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఓటర్ ఐడి లేదా ఆధార్ కార్డు,పాన్ కార్డు, పాస్పోర్టు, డ్రైవింగ్ లైసెన్స్,బ్యాంక్ అకౌంట్,ఉపాధి హామీ పథకం గుర్తింపు కార్డు,ఇంకా ప్రభుత్వ గుర్తింపు పొందిన ఫోటో తో కూడిన గుర్తింపు కార్డులు పోలింగ్ బూత్ లో ఓటు వేసే సమయంలో చూపించాలన్నారు.ఎటువంటి గుర్తింపు కార్డు లేకుండా వస్తే ఓటు వేయడం కుదరదన్నారు. అదేవిధంగా ఓటర్లు సెల్ ఫోన్లను పోలింగ్ బూత్ లోపలికి తీసుకువెళ్లకూడదన్నారు.సెల్ ఫోన్స్ తీసుకు వస్తే అవి బయటనే ఓటర్ల సహాయ కేంద్రం వద్ద ఉంచి వెళ్లాలన్నారు. సహాయ కేంద్రంలో సెల్ ఇచ్చిన ఓటర్లకు స్లిప్పు ఇవ్వటం జరుగుతుందన్నారు.ఓటర్లకి అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. శిరిగిరిపాడు లో జరిగిన వివాదం హెూంఓటింగ్లో జరిగింది కాదన్నారు. ఎన్నికల విధులకు వచ్చే సిబ్బందికి నరసరావుపేట నుండి బస్సులు ఏర్పాటు చేయడం




జరిగిందన్నారు. అన్ని ఈవీఎంలను అభ్యర్థుల సమక్షంలో పరిశీలించడం జరిగిందన్నారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు ఐదు కేంద్ర బలగాల కంపెనీలు ఇప్పటికే వచ్చాయని మరో రెండు కంపెనీలు వస్తాయన్నారు. నియోజకవర్గంలో 151 పోలింగ్ బూతులు సమస్యాత్మకమైనవిగా గుర్తించమన్నారు. వాటి వద్ద పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఎవరైనా ఎన్నికల కోడ్ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.ఎండవేడిమి ఎక్కువగా ఉండడం వలన ఓటర్లు తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఏజెంట్లకు ఫోన్లు అనుమతి లేదన్నారు. పోలింగ్ బూత్ లో పిఓలు, అబ్జర్వర్లకు మాత్రమే ఉందన్నారు. వికలాంగులను వృద్ధులను తీసుకెళ్లడానికి హెూంగార్డులు, ఎన్సీసి విద్యార్థులను కేటాయించమన్నారు.దివ్యాంగులకు వీల్ చైర్ సదుపాయం కల్పించమన్నారు. ఎలక్షన్ సిబ్బందికి 12వ తేదీననే మెటీరియల్ ఇవ్వడం జరుగుతుందన్నారు.11వ తేదీ సాయంత్రం ఐదు గంటలకు ప్రచారం ముగించాలన్నారు. పోలింగ్ బూత్లలో మూడు గంటలకు రిలీవర్సుకు అనుమతి ఉందన్నారు.299 పోలింగ్ బూత్లలో సీసీ కెమెరాలు అమర్చడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరూ సజావుగా స్వేచ్ఛగా ఓటు వేసేందుకు అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. ఎవరైనా ఎక్కడైనా బెదిరించడం, ప్రలోభాలకు గురి చేయడం వంటి చర్యలకు పాల్పడితే కంట్రోల్ రూమ్ కు తెలియజేయలన్నారు.రెండు రోజుల్లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి రెండు ఫోన్ నెంబర్లు కేటాయించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఎక్కడ ఏ విధమైన అలజడులు జరగకుండా డి.ఎస్.పి, సీఐ, ఎస్ఐలతో టీంలు ఏర్పాటు చేశామన్నారు. 162 హెూం ఓటింగులు ఉంటే 153 ఓట్లు వేయించి ఆ ప్రక్రియను విజయవంతం చేశామన్నారు. మరో అయిదుగురు చనిపోయినట్లు పేర్కొన్నారు. ఒకరు హాస్పటల్లో ఉన్నారన్నారు. వారి బ్యాలెట్లను . స్ట్రాంగ్ రూంలో భద్రపరిచామని తెలిపారు.పోస్టల్ బ్యాలెట్ ద్వారా 20568 మంది ఓటర్లు వారి ఓటును వినియోగించుకున్నారని అన్నారు. ఇతర జిల్లాల ఓటర్లు 362 మంది ఉండగా మాచర్ల నియోజకవర్గానికి చెందినవారు. 2204 మంది ఓటర్లు పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకోవడం జరిగిందన్నారు. ఇంకా ఎవరైనా పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకోని వాళ్ళు శుక్రవారం కూడా ఓటు వేయచ్చునన్నారు. ఇదే చివరి అవకాశం అన్నారు.ఎన్నికల విధుల్లో ఉన్న వారికి ఈ సదుపాయం కల్పించామన్నారు. ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు ఎన్నికల ప్రక్రియ జరుగుతుందని సరిగ్గా సాయంత్రం 6 గంటలకు పోలింగ్ బూత్ల వద్ద గేట్లు వేయడం జరుగుతుందన్నారు. ఆరు గంటల లోపు వచ్చిన ఓటర్లకు పూర్తిగా ఓటర్లు అయిపోయేంతవరకు ఎంత సమయమైనా ఓటు వేయించడం జరుగుతుందన్నారు.పోలింగ్ బూత్ ల సమీపంలో విందులు,మద్యం వంటి కార్యక్రమాలు చేపట్టకూడదన్నారు.ఇప్పటివరకు 1067 మందిని బైండోవర్ చేసినట్లు పేర్కొన్నారు.ప్రతి బూతులో మైక్రో అబ్జర్వర్లుగా పోలింగ్ బూత్ లో ఉంటారన్నారు.

# టీడీపీలో చేరిన 12వ వార్డు వైసీపీ కుటుంబాలు







నరసరావుపేట, మేజర్‌న్యూస్

నరసరావుపేట పట్టణంలోని 12వ వార్డుకు చెందిన 20 వైసీపీ కుటుంబాలు ఎన్డీఏ కూటమి నరసరావుపేట ఎమ్మెల్యే అభ్యర్థి డా??చదలవాడ అరవింద బాబు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు.జగన్ రెడ్డిని నమ్మి ఓటేస్తే నయవంచనకు పాల్పడ్డాడంటూ మండిపడ్డారు.ఓటు వేసిన పాపానికి ప్రాణాలు తీయడమే పనిగా పెట్టుకున్నాడని అసహనం వ్యక్తం చేశారు.జగన్ రెడ్డి చేసిన దగాకు తల ఎత్తుకోలేకపోతున్నామని మండిపడ్డారు. అన్యాయం, దగా,దుర్మార్గం అనేవి జగన్ రెడ్డి డీఎన్ఏలోనే ఉన్నాయని చదలవాడ అన్నారు.ప్రతి ఒక్కరికీ అభివృద్ధి అంటే ఏంటో చూపించేది కూటమి ప్రభుత్వం మాత్రమేనని చదలవాడ తెలిపారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కపిలవాయి విజయ్ కుమార్,నేలటూరి మురళి,చిన్నప రెడ్డి,శీలు బాబురావు,చల్లా సుబ్బారావు తదితరులు ఉన్నారు.

## నేడు జరగనున్న టీడీపీ సభను జయప్రదం చేయండి: మోసిన్

మాచర్ల ప్రతినిధి,మేజర్‌న్యూస్



మాచర్ల నియోజకవర్గంలో నేడు టిడిపి ప్రజాగళం భారీ సభ జరగనుందని దానికి టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు హాజరవుతున్నారని మాచర్ల నియోజకవర్గ ముస్లిం మైనార్టీ అధ్యక్షులు మోసిన్, ముజఫర్ అన్నారు. ఈ సం దర్భంగా వారు మాట్లాడుతూ అతి కొద్ది రోజులలో రాక్షసపాలన అంతమవుతుందని, బ్రహ్మారెడ్డి నాయకత్వాన రామరాజ్యం రానుందని దానికోసం ప్రజలందరూ టిడిపికి ఓటు వేసి బ్రహ్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపిం చుకోవాలన్నారు. నియోజక వర్గంలోని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ నాయకులు కార్యకర్తలు, మహిళలు భారీ సంఖ్యలో పాల్గొని ఈ సభను జయప్రదం చేయాలని కోరారు.

## వినుకొండలో మన గుర్తు సైకిల్ గుర్తు

వినుకొండ,మేజర్‌న్యూస్



నియోజవర్గంలో జనసేన పార్టీ పోటీ చేయడం లేదని టిడిపి, జనసేన,బిజెపి ఉమ్మడి అభ్యర్థిగా జీవీఎస్ ఆంజ నేయులు,ఎంపీ అభ్యర్థిగా శ్రీకృష్ణదే వరాయలు పోటీ చేస్తున్నారని ఉమ్మడి గుంటూరు జిల్లా జనసేన లీగల్ సెల్ ప్రధాన కార్యదర్శి నక్క రమణారావు ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన వారికి కేటాయించిన గుర్తు సైకిల్ కనుక మనమందరం సైకిల్ గుర్తుపై ఓటు వేయవలసిందిగా నియోజకవర్గంలోని జనసేన నాయకులకు కార్యకర్తలకుఆయన విజ్ఞప్తి చేశారు.జనసేన పార్టీ సింబల్ గాజు గ్లాస్ ను ఇక్కడ స్వతంత్ర అభ్యర్థి కి కేటాయించడం జరిగినది కనుక జనసేన నాయకులు మీ మీ గ్రామాలలో కార్యకర్తలకు సైకిల్ గుర్తుపై ఓటు వేయమని తెలియజేయాలని రమణారావు అన్నారు.

## బ్రాహ్మణ సంఘం ఆత్మీయ సమావేశం



వినుకొండ, మేజర్‌న్యూస్

పట్టణం లోని అవ్వారు ఫంక్షన్ హాల్ నందు గురువారం బ్రాహ్మణ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో బ్రాహ్మణులఆత్మీయ సమావేశం నిర్వహించారు.ముఖ్య అతిథులుగా నియోజకవర్గ టిడిపి,జనసేన,బిజెపి కూటమి అభ్యర్థి జీవీ ఆంజనేయులు సతీమణి శివశక్తి లీలా అంజన్ ఫౌండేషన్ చైర్మన్ గోనుగుంట్ల లీలావతి మరియు మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జున రావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వారిరువురిని బ్రాహ్మణ సంఘం వారు దుస్సాలతో సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బ్రహ్మానందంతో ఐక్యతగా ఈ సమావేశం ఏర్పాటు చేయడం చాలా ఆనందంగా ఉంది అన్నారు.అలాగే ఈ కార్యక్రమంలో నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# మైనార్టీల టీడీపీ ఆత్మీయ సమావేశం



నరసరావుపేట, మేజర్‌న్యూస్

మైనార్టీల ఆత్మీయ సమావేశంలో అరవింద బాబు పాల్గొన్నారు. అరవింద బాబు మాట్లాడుతూఓటమి భయంతో కుల,మత,ప్రాంతాల మధ్య జగన్ రెడ్డి చిచ్చు పెడుతున్నారని అన్నారు. మైనార్టీల ఆత్మీయ సమావేశంలో డా??చదలవాడ ద్వజ ఎత్తారుకులం, మతం,ప్రాం తం పేరుతో ప్రజల మధ్య చిచ్చు రేపే జగన్ రెడ్డిని రాష్ట్రం నుండి సరైన గుణపాఠం చెప్పేందుకు సిద్ధం కావాలని ఎన్డీఏ కూటమి నరసరావుపేట ఎమ్మెల్యే అభ్యర్థి డా??చదలవాడ అరవింద బాబు పిలుపునిచ్చారు.నరసరావుపేట పట్టణంలోని విజయ్ కుమార్ కళ్యాణ మండపంలో నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో పాల్గొన్నారు.అబ్దుల్ సలాం,మిస్బా లాంటి మైనార్టీల ప్రాణాలు బలిగొన్న జగన్ రెడ్డికి మైనార్టీలు ఓటేస్తే మిగిలిన వారి ప్రాణాలకు గ్యారెంటీ ఉంటుందా అని ప్రశ్నించారు. మైనార్టీల ఆత్మీయ సమావేశంలో జగన్ రెడ్డి మైనార్టీ ద్రోహాన్ని ఎండగట్టారు.రంజాన్ తోఫా,దుకాన్ మకాన్,షాధీ ఖానాల నిర్మాణం, మసీదుల నిర్మాణానికి నిధుల కేటాయింపుతో చంద్రబాబు మైనార్టీలకు అండగా నిలిచారన్నారు.కానీ,ఆ పథకాలన్నీ రద్దు చేసిన జగన్ రెడ్డి మైనార్టీల ఓటు కోసం దిక్కుమాలిన రాజకీయాలకు పాల్పడుతున్నాడని ధ్వజమెత్తారు.ఢిల్లీలో కేంద్రానికి మద్దతిచ్చి,గల్లీలో కేంద్రాన్ని విమర్శించే జగన్ రెడ్డి లాంటి అవకాశ వాదుల్ని రాష్ట్రం నుండి తరిమికొట్టినపుడే మైనార్టీలకు మేలు జరుగుతుందని డా??చదలవాడ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# తుమ్మకోట లో ఎంపీ,ఎమ్మెల్యే ప్రచారం





రెంటచింతల, మేజర్‌న్యూస్

జగనన్న చెప్పాడంటే చేస్తాడంతే అనే నమ్మకం ప్రజల్లో ఉందని, అందుకే మా నమ్మకం నువ్వే జగన్ అనే నినాదం ప్రజల్లో నుంచి పుట్టుకొచ్చిందని మాచర్ల శాసనసభ్యులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, ఎంపీ అభ్యర్థి అనీల్ కుమార్ యాదవ్ అన్నారు. బుధవారం రాత్రి మండలంలోని తుమ్మ కోట లో ఇరువురు ప్రచారం నిర్వహించారు.. తుమ్మకోట గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున బాణాసంచా కాలుస్తూ,భారీ గజమాలలతో స్వాగతం పలికారు. గ్రామంలో పిన్నెల్లి,అనీల్ కు కి ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ఈసందర్భంగా రామకృష్ణారెడ్డి అనీల్ మాట్లాడుతూ గత ఇరవైఏళ్లుగా గెలిచి.. మీ వెన్నంటే ఉన్నా. అన్నివర్గాల ప్రజల స మస్యలను పార్టీలకు అతీతంగా పరిష్కరించా. త్వరలో జరిగే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా మరోసారి గెలిపిం చండి. అందరికీ అండగా నిలిచి గ్రామాల అభివృద్ధికి సంపూర్ణసహకారం అందజేస్తానన్నారు. జగనన్న పాలనలో కుల, మత, పార్టీలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలకు మేలు జరిగిందని అన్నారు. ప్రజలకు మరింత మేలు జరగాలంటే వైఎస్సార్సీపీ ప్రభుత్వాన్ని మరోసారి ఆశీర్వదించాలన్నారు. సంక్షేమ ఫలాలు పారదర్శకంగా అందాలన్నా, వలంటీర్ వ్యవస్థ ద్వారా ఒకటో తేదీన ఇంటి గుమ్మంలోకి పింఛన్ రావాలన్నా వైఎస్ జగన్మోహన్రెడ్డిని మళ్లీ సీఎంగా గెలిపించుకోవాలన్నారు. గతంలో 600 హామీలు ఇచ్చి ఎగ్గొట్టిన చంద్రబాబును నమ్మవద్దని విజ్ఞప్తి చేశారు. ఎన్ని కల మేనిఫెస్టోను పవిత్ర గ్రంథాలైన భగవద్గీత, బైబిల్, ఖురాన్ భావించి 99 శాతం హామీలను నెరవేర్చిన ఏకైక పార్టీ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. విద్య, వైద్యం వ్యవసాయ రంగాలతో పాటు మహిళా సాధికారితకు జగ నన్న ప్రభుత్వం పెద్దపీట వేసిందన్నారు. రాష్ట్ర ప్రజల జీవన ప్రమాణాలు పెంపొందించే విధంగా సీఎం వైఎస్ జగన్ ఎన్నికల మేనిఫెస్టోను రూపొందించారని పేర్కొ న్నారు. జగనన్నను ధైర్యంగా ఎదుర్కొనలేక అబద్ధపు హామీలతో కూటమి అభ్యర్థులు ప్రజల ముందుకు వస్తు న్నారని, వారి కుయుక్తులు, కుట్రలను ప్రజలు తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. వలంటీర్ల ద్వారా పేదలకు ఎంతోమేలు జరుగుతుంటే చంద్రబాబు అనుచరుడుతో ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసి, వారు పింఛన్ పంపిణీ చేయకుండా ఉత్తర్వులు తీసుకువచ్చారని దుయ్యబట్టారు. వైఎస్సార్ సీపీ గాలి బలంగా వీస్తోందన్నారు. నిరంతరం పేదలకు అండగా నిలుస్తూ ఎన్నో సంక్షేమ పథకాలు అందించిన వైఎస్సార్ సీపీకి త్వరలో జరిగే ఎన్నికలలో మరోసారి పట్టం కట్టాలన్నారు. ప్రతి కుటుంబానికి జగనన్న సంక్షేమ పథకాలు చేదోడు. వాదోడుగా ఉన్నాయన్నారు. రాష్ట్రంలో వైఎస్సార్సీపీ గాలి వీస్తోందని, రాబోయే ఎన్నికలలో జగనన్న చెప్పినట్లుగా 175కు 175 సీట్లు గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. కూటమి పార్టీలకు పేదల సంక్షేమం పట్టదని విమర్శిం చారు. గత ప్రభుత్వాలు బీసీలను ఓటు బ్యాంకుగా వాడుకున్నాయే తప్ప రాజకీయంగా ఎక్కడా ప్రాధాన్యత కల్పించలేదన్నారు. బీసీ సామాజిక వర్గాన్ని గుర్తించిన ఏకైక సీఎం వైఎస్ జగన్ అని అన్నారు. జగనన్న ఆశీ స్సులతో మొట్టమొదటిసారిగా నరసరావుపేట పార్లమెంట్ కు ఒక బీసీ అభ్య ర్థిగా నాకు అవకాశం ఇచ్చారు, స్వాతంత్రం వచ్చిన తరువాత ఇప్పటివ రకు ఎవరూ ఈ అవకాశం ఇవ్వలేదు. ఈ రాష్ట్రంలో జగనన్న బీసీలకు పెద్ద పీట వేస్తూ 11 ఎంపీ స్థానాలు ఇవ్వడమే కాకుండా 48 అసెంబ్లీ స్థానాలను కేటాయించి తన పెద్ద మనస్సును చాటుకున్నారని గుర్తు చేసారు.మీ రెండు ఓట్లను ఫ్యాన్ గుర్తుపై వేసి ఎమ్మెల్యేగా నన్ను, ఎంపీగా అనిల్ ను గెలిపించాలని కోరారు..వీరి వెంట పార్టీ మండల అధ్యక్షుడు గొట్టం బ్రహ్మారెడ్డి,మోర్తల ఉమా,ఎంపీపీ సంపూర్ణమ్మ,మాజీ జడ్పీటీసీ నవులురి భాస్కర్ రెడ్డి, పొట్ల ముత్తయ్య,శ్రీనివాసరావు, పూజల రామయ్య, ఎంపీటీసీ లు జానీభాష,శుభన్ బి,ముక్క శ్రీను,జూలి సత్యాలు,మేకల మల్లయ్య,షేక్ సైశావలి, కర్రా సత్యానందం పలువురు స్థానిక నేతలు పాల్గొన్నారు.






# ఓడిపోతున్నానని సిఎం జగన్‌రెడ్డికి నియోజకవర్గ ప్రజలకు కూడా అర్థమైంది

**-భాష్యం ప్రవీణ్ సమ క్షంలో టిడిపిలో చేరిన వైసీపీ నాయకులు కార్యకర్తలు**
**-రోజురోజుకీ వందల సంఖ్యలో వైసీపీని వీడి టిడిపిలోకి వలసలు**
**-పోయేది టిడిపి ప్రభుత్వమేనని ప్రజలు గట్టి విశ్వాసంతో ఉన్నారు**

పెదకూరపాడు మేజర్‌న్యూస్

రాష్ట్రంలో అధికార వైకాపా ఘోర పరాజయం ఎదురోనందని ఓడిపోతున్నారని ఆ విషయం ముఖ్యమంత్రి జగన్ రెడ్డికి కూడా స్పష్టంగా అర్థమైందన్నారు కందుకూరపాడు ఎన్డీఏ కూటమి అభ్యర్థి భాష్యం ప్రవీణ్. ఈ సందర్భంగా భాష్యం ప్రవీణ్ మాట్లాడుతూ 2019 ఎన్నికలకు ముందు ఆయన ఎన్నో అబద్ధాలు చెప్పాడు ఎన్ని విధాలుగా బేరాలు పోయి తెలుగుదేశం మీద బురద జల్లి అధికారంలోకి వచ్చి ఐదేళ్లు ఏం చేశాడో రాష్ట్రం మొత్తం చూసిందన్నారు.

అందుకే ఈ ఉత్తర కుమార పలుకులు కట్టు పెట్టాలని హితవు పలికారు వైకాపా జగన్ ను ఎవరో ఎక్కడ నుంచో రావాల్సిన పని లేదన్న భాష్యం అందుకు రగిలిపోతున్న అన్ని వర్గాల ప్రజలే చాలు అన్నారు కాలాన్ని పేదల పథకాలన్నీటికీ నిధులు తొక్కిపెట్టి తనకు కావలసిన వారికి దోచిపెట్టింది కాక ఇప్పుడు విపక్షాలపై నిధులే ఎందుకని నిలదీశారు ఎన్నికల కోడ్ వస్తుందని తెలిసి లబ్ధిదారులకు నిధులు ఎందుకు వేయలేదు తన దివాలా కోరుతున్నానని విపక్షాలపై నెట్టెల్లా కుట్రలు ఎందుకు అని తూర్పారబట్టారు. ఏదేమైనా రాబోయేది కూటమి ప్రభుత్వమేనని భాష్యం ప్రవీణ్ పెంచిన పింఛన్ల సహ సంక్షేమ పథకాలతో అన్ని వర్గాల వారికి త్వరలో మంచి రోజులు రాబోతున్నాయన్నారు ప్రతినెల కచ్చితంగా ఇంటికే నాలుగు వేల రూపాయలు పింఛను కావాలంటే సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# సూపర్ సిక్స్ పథకాల ద్వారానే పేదరికం లేని సమాజం సాధ్యం:జీవి



ఈపూరు మేజర్‌న్యూస్: సూపర్ సిక్స్ పథకాల ద్వారా పేదరికం లేని సమాజాన్ని సాధిస్తామని వినుకొండ అభ్యర్థి జీవి ఆంజనేయులు అన్నారు.సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం మండలం లోని అగ్నిగుండాల,అగ్నిగుండాల తండా గ్రామాలలోప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి స్థానికంగా ఉన్న సమస్యలు అడిగి తెలుసుకున్నారు. నియోజకవర్గంలో ఉన్న సమస్యలను అధికారంలోకి రాగానే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.ఇంటింటికి సూపర్ సిక్స్ పథకాల కరపత్రాలను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గడిచిన అయిదేళ్ల వైకాపా పాలనలో ఈ ప్రాంతానికి పూర్తిగా అన్యాయం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు.జీవీ 2014 నుంచి 2019 వరకు 2,600 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి నియోజవర్గాన్ని అభివృద్ధి చేస్తే ఎమ్మెల్యే బొల్లా వైకాపా ప్రభుత్వంలో ఒక్క రూపాయి కూడా తీసుకురాలేక పోయారని అన్నారు.గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో వేసిన రోడ్లు,కట్టిన డ్రైన్లు తప్ప ఎక్కడా అభివృద్ధి జాడలు లేని వినుకొండ పట్టణం,పల్లెలే అందుకు నిదర్శమన్నారు.ఆగిపోయిన వరికెపూడిశెల, జాడలేని వాటర్ గ్రిడ్ అయిదేళ్ల బొల్లా నిర్వ్యానికి సాక్ష్యాలన్నారు. తాను చేసిన అభివృద్ధిపై, గడిచిన అయిదేళ్లలో బొల్లా చేసిన అరాచకాలపై ఎల్లప్పుడూ చర్చకు సిద్ధమన్నారు.ఎమ్మెల్యేగా తాను వినుకొండ అభివృద్ధి కోసం నిరంతరం చంద్రబాబు, లోకేష్ వద్ద పోరాడి సాధించుకుంటే,బొల్లా జగన్ వద్ద ఊడిగం చేస్తూ ప్రజల బాగోగులు గాలికి వదిలేసి భూకబ్జాలపై, ఇసుక, మద్యం, రేషన్ బియ్యం అక్రమాలపై పడ్డారని ఎద్దేవా చేశారు.ఇదే సమయంలో యువకుడు, విద్యావంతుడైన ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు ఈ ప్రాంతానికి మేలు చేయాలనే సంకల్పంతో ఎంతో కృషి చేస్తున్నారని కొనియాడారు. అదే తపనలో అధికార వైకాపాని వీడి తెలుగుదేశం తరపున మళ్లీ నరసరావుపేట ఎంపీ స్థానం బరిలో నిలిచిన ఆయన్ను గెలిపించుకోవాల్సిన బాధ్యత పల్నాడు ప్రాంత ప్రజలపై ఉందన్నారు.పొరపాటున అనిల్ లాంటి వారికి ఓటు వేస్తే వెనకబడిన పల్నాడు అభివృద్ధి మాట అటుంచి ఈ ప్రాంతాన్ని బెట్టింగ్‌లకు అడ్డాగా మార్చేస్తారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో ఉమ్మడి గుంటూరు జిల్లా జనసేన కార్యదర్శి నిశంకర శ్రీనివాసరావు, నియోజకవర్గస్థాయి తెలుగుదేశం నాయకులు, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# జోరందుకున్న టిడిపి ఎన్నికల ప్రచారం: వరప్రసాద్





పెదకూరపాడు, మేజర్‌న్యూస్: నియోజకవర్గంలో తెలుగు దేశంపార్టీ నాయకుల ఎన్నికల ప్రచారంలో జోరందు తుంది గత నాలుగు రోజుల నుండి పెదకూరపాడు 9వ వార్డులో ఇంటింటికి విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు నేపథ్యంలో తెలుగుదేశం పార్టీ విడుదల చేసిన మేనిఫెస్టో కరపత్రాలను పంపిణీ చేస్తూ పథకాల గురించి వివరిస్తున్నారు. ఈ సందర్భంగా జి డి సి సి బ్యాంక్ మాజీ డైరెక్టర్ ఎన్ వి వి ఎస్ వరప్రసాద్ మాట్లాడుతూ సూపర్ సిక్స్ పథకాలలో భాగంగా ప్రతి ఏటా రైతులకు 25000 ఆర్థిక సాయం యువతకు 20 లక్షల ఉద్యోగాల అవకాశం కల్పిస్తున్నామన్నారు. కుటుంబాలలో ఎంతమంది పిల్లలు ఉన్న ప్రతి ఒక్క విద్యార్థికి ఏడాదికి 15 వేల రూపాయలు ఆర్థిక సాయం 18 ఏళ్ల నిండిన ప్రతి ఆడపిల్లకు నెలకు 1500 చొప్పున అందజేస్తామని తెలిపారు 250 రూపాయల పింఛన్ నుండి 2000 రూపాయల వరకు పింఛన్ పెంచిన ఘనత మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకే దక్కు తుందన్నారు. 2024 ఎన్నికల్లో తెలుగుదేశం అధికారంలోకి రాగానే 4000 పింఛన్ అలాగే మహిళలకు ఉచ్చత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమం లో టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

# ఒక్కసారి అవకాశం ఇవ్వండి టీడీపీతోనే అభివృద్ధి: జూలకంటి




మాచర్ల ప్రతినిధి, మేజర్ న్యూస్ః మాచర్ల నియోజకవర్గంలో అభివృద్ధి జరగాలంటే మార్పు రావాలని ఆ మార్పు టిడిపి తోనే సాధ్యమవుతుందని నియోజక వర్గంలోని పలు మండలాలకు చెందిన 80 కుటుంబాలు వైసీపీని వీడి గురువారం తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరందరికి మాచర్ల పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఎన్డీఏ కూటమి అభ్యర్థి జూలకంటి బ్రహ్మారెడ్డి పార్టీ కండువా వేసి ఆహ్వానించారు.

ఈ సందర్భంగా బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ మాచర్ల నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా తాను పనిచేసేందుకు లక్ష్యాలు నిర్దేశించుకున్నానని ఒక్క అవకాశం ఇచ్చి చూడాలని బ్రహ్మారెడ్డి కోరారు. ఎన్నో సంవత్సరాలుగా త్రాగునీటి కష్టాలు ఎదుర్కొంటున్న సమస్యలను తీర్చేందుకు కృషి చేస్తానని తెలిపారు.

# తెనాలి వైసీపీలో చేరికలు పర్వం

### భారీ మెజార్టీతో శివకుమార్ గెలుపు అంటున్న ప్రజలు - టీడీపీ, జనసేన నుంచి వలసలు

### ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్న జగన్ మేనత్త,శివకుమార్ - శివకుమార్‌కు ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ మద్దతు





తెనాలి,మేజర్‌న్యూస్:గత కొన్ని రోజుల నుంచి తెనాలి పట్టణం,రూరల్,కొల్లిపర మండలాల్లో టీడీపీ, జనసేన పార్టీలను వీడీ వైసీపీలో భారీగా చేరికలు జరుగుతున్నాయి.అందులోభాగంగానే పట్టణంలోని ముస్లిం,మైనార్టీ అధ్యక్షులు షేక్ జిలానీ,(జేబీ జిలాని)షేక్ జిలానీ బాషా గోల్డ్ రహిమా ఆధ్వర్యంలో 14,23,25 వార్డుల నుండి షేక్ రఫీ,షేక్ మన్సూర్,శీలం శ్రీనివాస్,వడిత్య శంకర్ నాయక్ వారి మిత్ర బృందం 100 మందితో కలసి టీడీపీ,జనసేనను వీడీ వైసీపీలో గురువారం చేరారు.వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన తెనాలి వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి అన్నాబత్తుని శివకుమార్. వైసీపీ ప్రభుత్వం తీసుకువచ్చిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరినామని వారు తెలిపారు.శివకుమార్ గెలుపుకు అహర్నిశలు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ఎమ్మెల్యేగా గెలిపించుకునే బాధ్యత మాదేనని రానున్న రోజుల్లో ఎమ్మెల్యేగా,రాష్ట్ర మంత్రిగా అన్నాబత్తుని శివకుమార్ ని చూడాలనేది తెనాలి ప్రజల ఆకాంక్ష అని పేర్కొన్నారు.

#### కౌన్సిలర్లు సురేంద్ర,కోటేశ్వరరావు ఆధ్వర్యంలో చేరికలు

స్థానిక 1వ వార్డు గెడ్డేటి సురేంద్ర,15వ వార్డు కౌన్సిలర్ గుంటూరు కోటేశ్వరరావు సంయుక్త ఆధ్వర్యంలో 13వ వార్డు నుండి షేక్ మస్తాన్ వలి,వారి మిత్ర బృందం 20 మందితో గురువారం వైఎస్సార్సీపీలో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే అభ్యర్థి అన్నాబత్తుని శివకుమార్.ఈ సందర్భంగా కౌన్సిలర్లు గెడ్డేటి సురేంద్ర,గుంటూరు కోటేశ్వరరావు మాట్లాడుతూ తెనాలి ప్రాంతం మరింత అభివృద్ధి చెందాలంటే మళ్లీ శివకుమార్ ఎమ్మెల్యేగా గెలవాలని సంక్షేమ పథకాలు అమలవ్వాలంటే జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అవ్వాలని ఒక్క తెనాలి నియోజక వర్గంలోనే 27 వేల నివేశన స్థలాలు ఇచ్చిన ఘనత శివకుమార్‌కే దక్కుతుందని తెలుగుదేశం ప్రభు రత్వంలో పేదలకు ఒక్క గజం స్థలం ఇచ్చిన పాపాన పోలేదని మరలా అధికారంలోకి రవా లనుకోవడం వారి విజ్ఞతకే దక్కుతుందని చెప్పారు. పేదవాడు ప్రశాంతంగా నిద్రపోతున్నాడంటే జగన్మోహన్‌రెడ్డి పుణ్యమేనని ఆయన పుణ్యమంటూ పేదల జీవితాలు ఆనందంగా ఉన్నాయని తెలిపారు.

#### ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్న జగన్ మేనత్త,శివకుమార్

రూరల్ మండలం నందివెలుగు గ్రామం జాషువా నగర్ లోని ఇమ్మానుయేలు ప్రార్థనగోపురం చర్చి పాస్టర్ రేవ.ఏ.బానుప్రసాద్ ఆధ్వర్యంలో గురువారం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.ఈ ప్రార్థనల్లో జగన్మోహన్ రెడ్డి మేనత్త వైఎస్.విమల రెడ్డి, అన్నాబత్తుని శివకుమార్ పాల్గొన్నారు. ఎమ్మెల్యేగా శివకుమార్ గెలవాలని ప్రార్థనలు చేశారు.ఈ సందర్భంగా విమల రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలంటే జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అవ్వాలని కోరారు.శివకుమార్ మాట్లాడుతూ ప్రజలు సంతోషంగా ఉన్నారంటే వైసీపీ పాలనలోనేనని అది ఓర్వలేని తెదేపా, జనసేన పార్టీలు విషం చిమ్ముతున్నారని పేర్కొన్నారు. ప్రార్థనల్లో ఈరే మినిస్ట్రీస్ అధినేత కత్తెర సుదీర్ కుమార్,పలువురు పాస్టర్లు పాల్గొన్నారు.

#### ఫోటోగ్రాఫర్స్,వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ మద్దతు

పట్టణంలోని తెనాలి నియోజకవర్గ ఫోటోగ్రాఫర్స్, వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ అన్నాబత్తుని శివకుమార్ ని గురువారం లెక్చరర్ కాలనీలోని పార్టీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలసి మద్దత్తు తెలిపారు.శివకుమార్ గెలుపుకు అహర్నిశలు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డిని, ఎమ్మెల్యేగా శివకుమార్ గెలవాలని ఆకాంక్షించారు. తెనాలిలో ఎన్నడులేని,చూడని అభివృద్ధిని చూశామని అదే అభివృద్ధి కొనసాగలంటే శివకుమార్ ఎమ్మెల్యేగా గెలవాలని కోరారు.

కార్యక్రమంలో ఫోటోగ్రాఫర్స్, వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ సభ్యులు ఉన్నారు.

# కాంగ్రెస్‌తోనే నిజమైన అభివృద్ధి సాధ్యం

**-పెదకూరపాడు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పమిడి నాగేశ్వరరావు**
**-చాప కింద నీరుల పుంజుకుంటున్న కాంగ్రెస్**
**-గడప గడప కాంగ్రెస్లో ఓటర్లకు దగ్గరవుతున్న అభ్యర్థి నాగేశ్వరరావు**

పెదకూరపాడు మేజర్ న్యూస్: పెదకూరపాడు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ చాపకింద నీరుల నీళ్ల ఓటర్లను ఆకర్షిస్తుంది పెదకూరపాడు అసెంబ్లీ అభ్యర్థి నాగేశ్వరావు వినుత రీతిలో ఓటర్ల కు దగ్గరవుతున్నారు టిడిపి జనసేన వైసిపి పార్టీల విధానాన్ని ఎండగడుతూ కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధిని చేయబోయే అభివృద్ధిని ప్రజలకు వివరిస్తూ ప్రచారంలో దూసుకెళుతున్నాడు . ఈ సందర్భంగా నాగేశ్వరావు మాట్లాడుతూ ప్రతి ఇంటికి కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో అందిస్తూ ప్రత్యేక హెూదా ఆంధ్రప్రదేశ్కు ప్రాణం లాంటిది అన్నారు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మొట్టమొదటి సంతకం ప్రత్యేక హెూదా ఫైల్ పైనే పెడతారని రాహుల్ గాంధీ హామీ ఇచ్చారన్నారు. అలాగే పోలవరం పూర్తి రాజధాని నిర్మాణం విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రభుత్వం పరం చేయడం కడప ఉక్కు ఫ్యాక్టరీని సాధించడం జరుగుతుందన్నారు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఐదు హామీలను నెరవేర్చడం జరుగుతుందన్నారు జీరో నుంచి పీజీ దాకా ప్రతి పేద వాళ్లకు ఉచిత విద్య అందించడం మహిళలకు ఉచితంగా బస్సు సౌకర్యం కల్పించడం ఉపాధి కూలీలకు 400 రూపాయలు ఇవ్వడం జరుగుతుందన్నారు పింఛన్లు 4000 రూపాయలు అందించడం జరుగుతుంది ఉన్నారు రైతులకు రెండు లక్షల రూపాయలు రుణమాఫీ గిట్టుబాటు ధర కల్పించడం పెట్టుబడి సాయం అందించడం జరుగుతుంద న్నారు ఇచ్చిన హామీలు ను నిలబెట్టుకోవడంలో కాంగ్రెస్ పార్టీకి వెన్నతో పెట్టిన విద్య అన్నారు.పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





## వైసీపీ గెలిస్తే కారులే కాదు ఇల్లులు కూడా తగలబెడతారు: జీవి



ఈపూరు మేజర్ న్యూస్: ఈరోజు కారు తగులబెట్టారు,వైసీపీ గెలిస్తే రేపు ఇల్లు తగులబెడతారని నియోజకవర్గం అభ్యర్థి జీవి ఆంజనేయులు అన్నారు.మండలంలోని ముప్పాల గ్రామంలో మాజీ సర్పంచ్ మోదుగుల నరసింహారావు ఇంటి వద్ద రెండు రోజులక్రితం దుండగులు కారును దహనం చేయగా గురువారం జీవి ఘటనస్థాలిని పరిశీలించి నరసింహారావు ని అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొన్నిరోజులుగా పార్టీ కార్యాలయాలు, కార్లు తగలబెట్టడం,ప్రజలపై దాడులు చేయడం నిత్యకృత్యంగా మారిందన్నారు. అధికార వైసీపీ మళ్లీ గెలిస్తే ప్రజలు ఇళ్లూ తగలబెడు తుందనీ, ప్రాణాలకు విలువ లేకుండా పోతుందని ఆందోళన వ్యక్తం చేశారు.వినుకొండ,మాచర్ల నియోజకవర్గాలతో పాటు పల్నాడు జిల్లా వ్యాప్తంగా జరుగుతున్న ఘటనలే అందుకు సాక్ష్యమన్నారు.ఐదేళ్లు రాష్ట్రంలో అరాచకాలు చేసింది గాక,విధ్వంసాలు సృష్టించింది కాకుండా,పైన జగన్‌రెడ్డి యథా రాజా తథా ప్రజా లాగా కింద ఎమ్మెల్యేలు చెలరేగిపోతున్నారని మండిపడ్డారు.ఎన్నికల్లో భయభ్రాంతులకు గురిచేయడానికే ముప్పాళ్లలో కారు తగులబెట్టారని ఆరోపించారు.పైపెచ్చు వాళ్లే తగులబెట్టుకున్నారని దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. వైసీపీ కోరికలు,కలలు నెరవేరబోవని స్పష్టం చేశారు.ఇప్పటికే ప్రజలు ఒక నిర్ణయానికి వచ్చారని,తెలుగుదేశం కూటమి 155-160 సీట్లు గెలవబోతుందని జోస్యం చెప్పారు. బూతులు, అవినీతి,కబ్జాలు భరించలేక 40 వేలకుపైగా మెజార్టీతో బొల్లాని ప్రజలుచిత్తుచిత్తుగా ఓడించబోతున్నారనే విషయాన్ని గుర్తుపెట్టుకో వాలన్నారు. బొల్లాపల్లి మండలంతో పాటు వినుకొండ పట్టణంలో కూడా తెలుగుదేశానికే మెజార్టీ రాబోతుందన్నారు. ముప్పాళ్లలో కారును తగుల బెట్టిన నిందితులను సాక్ష్యాధారాలతో సహా కోర్టులో నిరూపించి శిక్ష పడేలా చేస్తామన్నారు.ఘటనపై విచారణ కూడా జరిపిస్తామన్నారు.వీరితో పాటు ఎమ్మెల్యే బొల్లా కూడా జైలుకు పోవడం ఖాయమని ఆయన చేసిన అవినీతి చిట్టా మొత్తం సాక్ష్యాధారాలతో సహా తన వద్ద ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైసిపి ప్రభుత్వంలోనే దళితులపై దాడులు ఎక్కువగా జరిగాయి:జవహర్

వినుకొండ మేజర్ న్యూస్:-వైసిపి ప్రభుత్వం లోనే దళితులపై దాడులు ఎక్కువగా జరిగాయని మాజీ మంత్రి జవహర్ అన్నారు.స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో దళితులపై జరిగిన దాడులపై గురువారం ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి ఐదేళ్ల పాలనలో దళితులపై దాడులు పెరిగాయిని,ఇప్పటివరకు 2400 మంది పై దాడులు,హత్యలు,అత్యాచారాలు జరిగాయని జవహర్ ఆవేదన వ్యక్తం చేశారు.దళితులపై దాడులు,అఘాయిత్యాలు జరుగుతుంటే జగన్ రెడ్డి దగ్గర ఉన్న దళిత నాయకులు మాట్లాడరని వాళ్లకు కావాల్సింది పదవులు కుర్చీ లేనని అన్నారు.దళితుల ప్రాణాలకు రక్షణ కావాలన్నా,సంక్షేమం కావాలనా,అభివృద్ధి జరగాలన్న చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలని అన్నారు.చంద్రబాబు హయాంలో మాదిగ,మాల,రిలే కులాల ఎస్సీ కార్పొరేషన్ల ద్వారా నిధులు కేటాయించి దళితులను ఆదుకోవడం జరిగిందన్నారు.ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు కేటాయించి దళితవాడలను అభివృద్ధి చేయడం జరిగిందన్నారు.జగన్ రెడ్డి పాలనలో ఎస్సీ కార్పొరేషన్ ఇవ్వకుండా దళితులకు తీరని అన్యాయం చేశారని అన్నారు.ఎస్సీ కార్పొరేషన్లకు నిధులు రావాలన్నా,ఎస్సీలకు స్కిల్ డెవలప్మెంట్ అందాలన్న భూమి కొనుగోలు పథకం రావాలన్నా చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలని అన్నారు.2019 ఎన్నికల్లో జగన్ గెలిపించేందుకు తన తల్లి బైబిల్ పట్టుకొని రావటంతో దళితులందరూ క్రైస్తవ బిడ్డలని నమ్మారని కానీ ఆచరణలో వాళ్ళు బైబిల్ దొంగలని జోహార్ ఘాటుగా వ్యాఖ్యానించారు.వాళ్లు అసలు క్రైస్తవులే కాదని,ప్రజలను నమ్మించి దైవత్వాన్ని సొమ్ము చేసుకున్నారని విమర్శించారు.బిజెపి అధికారంలోకి వస్తే చర్చులు కూల్చుతారని,పాస్టర్లపై దాడి చేస్తారని చేస్తున్న ప్రచారం వైసిపి నేతల రాజకీయ స్వార్థమేనన్నారు.దళితులను మోసం చేసే జగన్మోహన్ రెడ్డిని ఈ రాష్ట్ర దళితులు నమ్మవద్దని,ఎస్సీ కార్పొరేషన్, సబ్ ప్లాన్ నిధులు,దళితుల సంక్షేమం జరగాలంటే చంద్రబాబునాయుడు ను సీఎం చేసుకోవాలని,ఈనెల 13న జరిగే ఎన్నికల్లో ప్రజలందరూ సైకిల్ గుర్తుకు ఓటు వేసి అభ్యర్థులను అఖండ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలిలకలు మానుకొండ శివప్రసాదరావు,మరియు నియోజకవర్గ ఎంఆర్పిఎస్ అధ్యక్షులు రాజశేఖర్ పాల్గొన్నారు.

# పండగలా సాగిన కోడూరు ఎన్నికల ప్రచారం

**జోరందుకున్న టిడిపి ఎన్నికల ప్రచారం - ప్రజానేత ప్రవీణ్ కు జననీరాజనాలు**

**అడుగడుగునా అపూర్వ స్వాగతం - టక్టర్లతో భారీర్యాలీ నిర్వహించిన తెలుగు తమ్ముళ్లు**

**ప్రజల అందిస్తున్న ఆశీస్సులు కొండంత ఆనందాన్ని కలిగిస్తున్నాయి**

**చంటి బిడ్డలను భుజానికిఎత్తుకొని... అవ్వ తాతలతో ఆప్యాయంగా పలకరించి ఎన్నికల ప్రచారంలో టిడిపి కూటమి అభ్యర్థి భాష్యం ప్రవీణ్**

పెదకూరపాడు మేజర్‌న్యూస్: టిడిపి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి భాష్యం ప్రవీణ అచ్చంపేట మండలం కొండూరు మరియు నిండుజెర్ల గ్రామాల్లో నిర్వహించిన ఎన్నికల ప్రచారం పండుగల సాగింది. గ్రామ దేవతలను దర్శించుకున్న భాష్యం ప్రవీణ్. ఈనెల 13న జరగబోయే ఎన్నికల్లో బ్యాలెట్ బాక్స్(ఈవీఎం) సంఖ్య 3 సైకిల్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక భారీ మెజారిటీతో గెలిపించాలని కోరిన పెదకూరపాడు నియోజకవర్గ



తెలుగుదేశం - జనసేన - బిజెపి పార్టీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి భాష్యం ప్రవీణ్. ఈ సందర్భంగా ప్రవీణ్ మాట్లాడుతూ 2019లో జగన్మోహన్ రెడ్డి ఒక్క ఓటు ఒక్క అవకాశం అంటూ మోసపూరిత అబద్ధపు హామీలతో గద్దెనెక్కాడని అన్నారు.

ఇచ్చిన హామీలను గాలికి వదిలేసి ఆంధ్ర రాష్ట్రాన్ని అభివృద్ధి చేయకుండా సంక్షేమం పేరుతో పేద బడుగు బలహీన వర్గాలకు నామమాత్రంగా డబ్బు ఆశ చూపించి వాళ్ళని మోసం చేశాడు అని అన్నారు. నిత్యవసర సరుకులు, కరెంటు చార్జీలు, బస్సు చార్జీలు ప్రతి వస్తువుపై జే టాక్స్ విధించి మామూలు వసూలు చేస్తున్నాడు అని అన్నారు. నారా చంద్రబాబు నాయుడు ఇంతటి ఎండలో కూడా లెక్కచేయకుండా మీ కోసం, మీ పిల్లల భవిష్యత్తు కోసం మరియు భావితరాల భవిష్యత్తు కోసం కష్టపడుతున్నారని అన్నారు. రేపు జరగబోయే ఎన్నికల్లో 13వ తారీకు బ్యాలెట్ బాక్స్ (ఈవీఎం) సంఖ్య 3 సైకిల్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

**అదే హోరు అదే జోరు**

భాష్యం ప్రవీణ్ చేపడుతున్న ఎన్నికల ప్రచారం అదే హోరు అదే జోరు అన్నట్లు సాగుతుంది ఎ గ్రామం చూసిన భాష్యం ప్రవీణ్‌కు జన నిరంజనాలు తెలపటంతో టిడిపిలో విజయ సంకేతాల మొదలయ్యి వైసీపీని వీడి మండల నియోజకవర్గ స్థాయి నాయకులు టిడిపి తీర్థం పుచ్చుకోవడానికి ఎటువంటి సందేహాలు లేకుండా భాష్యం ప్రవీణ్ కి మద్దతు తెలుపటం పెదకూరపాడు గడ్డిమీద టిడిపి జెండా ఎగరవేయడంకి ప్రతి ఒక్కరు సంసిద్ధులై ఉన్నారని ఆయన అన్నారు.

**విద్యా -వైద్యం:**

రాష్ట్రంలో అందరూ అభివృద్ధి చెందాలన్నా ఆరోగ్యవంతులుగా ఉండాలన్న ప్రతి ఒక్కరికి అందించ వలసినవి విద్యా వైద్యమేనని అటువంటివి పథకాల అమలు చేయాలంటే ఒక టీడీపీ ప్రభుత్వంకే సాధ్యమవుతుందని అవి కూడా టిడిపి మేనిఫెస్టోలో



అందరికీ అందే విధంగా పొందుపరచటం అందరూ ఆనందం వ్యక్తం చేస్తున్నారని ఆయన అన్నారు.

**రాష్ట్రము ప్రజలు అభివృద్ధి చెందాలంటే:-**

ఆంధ్ర రాష్ట్రము అప్పుల ఊబిలో కూరుకు పోయిందని దాని నుండి బయట పడాలంటే మన రాష్ట్రానికి పరిశ్రమలు వస్తేనే తప్పితే అప్పుల రాష్ట్రము నుండి సస్ శ్యామల రాష్ట్రంగా ముందుకు చాగాలంటే పరిశ్రమలు ఎంతో అవసరం అని యువతకి ఉపాధి కల్పించాలన్నా కానీ వాటి మీద ఆధారపడి ఉండాలని అటువంటి సాధ్యం కావాలంటే టిడిపి ప్రభుత్వానికి ఇది సాధ్యమని భాష్యం ప్రవీణ్ అన్నారుఈ కార్యక్రమంలో తెలుగుదేశం - జనసేన - బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు మహిళలు, యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.







# ప్రజా సంక్షేమం, అభివృద్దే టీడీపీ కూటమి లక్ష్యం

**తాడిశెట్టి మురళిమోహన్**



గుంటూరు, మే: రాష్ట్రంలో ప్రజా సంక్షేమం, అభివృద్దే టీడీపీ కూటమి లక్ష్యం అని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి, ప్రత్తిపాడు ఎన్నికల కో ఆర్డినేటర్ తాడిశెట్టి మురళి మోహన్ అన్నారు.

గురువారం ప్రత్తిపాడు నియోజకవర్గంలోని శ్రీ కృష్ణ తులసి నగర్‌లో తాడిశెట్టి రామారావు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున వైసిపి నేతలు, క్రియా శీల కార్యకర్తలు తాడిశెట్టి మురళి మోహన్ సమక్షంలో టీడీపీ లోకి చేరారు.వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.అనంతరం విలేకరులతో మురళి మోహన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలకు దుర్మార్గపు ప్రభుత్వం నుండి విముక్తి కలిగే రోజులు దగ్గరలో ఉన్నాయన్నారు. 5 ఏళ్ల పాలనలో అభివృద్ధి ప్రక్కన పెట్టీ, అందినకాడికి దండుకుంటున్నారనీ మురళి ధ్వజమెత్తారు. రాష్ట్రానికి ఒక్క నూతన పరిశ్రమ రాకపోగా ఉన్న పరిశ్రమలను తరిమికొట్టి యువతకు ఉద్యోగావకాశాలు లేకుండా చేశారన్నారు.ప్రతి ఆంధ్రుడు వైసిపి ప్రభుత్వాన్ని గద్దె దించడమే లక్ష్యం గా ఓటు అనే ఆయుధంతో గుణపాఠం చెప్పేందుకు సిద్దంగా ఉన్నారని చెప్పారు .రాష్ట్రంలో తిరిగి టీడీపీ కూటమి అధికారంలోకి రావాలనీ కోరుకుంటున్నట్లు మురళి మోహన్ తెలిపారు. కార్యక్రమంలో ధనలక్ష్మి, శివన్నారాయణ, తిరుపతమ్మ, రాంబాబు,శ్రీను, మనీ,అమర్నాథ్, గోపి, అనుష, సాయి, కిరణ్, వంశీ, పద్మ,వెంకటేశ్వర్లు ,నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# ఫ్యాన్ గుర్తు పై ఓటు వేసి అభివృద్ధికి సహకరించండి





బొల్లాపల్లి మేజర్‌న్యూస్: మండలంలోని పేర్లపాడు గ్రామంలో ఎమ్మెల్యే అభ్యర్థి బొల్లా బ్రహ్మనాయుడు గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా గ్రామాలోని ప్రధాన వీధుల్లో తిరుగుతూ,ప్రజలను ఉద్దేశించి పూర్తిస్థాయిలో సంక్షేమ పథకాలు అందాలన్నా, రాష్ట్ర అభివృద్ధి జరగాలన్న మరల వైసీపీ ప్రభుత్వాన్ని గెలిపించాలన్నారు. వారితో పాటు మండల, గ్రామస్థాయి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వినుకొండలో జీవీని గెలిపించబోతున్నది మహిళా ఓటర్లే: గోనుగుంట్ల లీలావతి

**పెరుమాళ్లపల్లిలో జీవీకి మద్దతుగా లీలావతి ఇంటింటా ప్రచారం**



వినుకొండ మేజర్‌న్యూస్:కూటమి అభ్యర్థి జీవీ ఆంజనేయుల్ని గెలిపించబోతున్నది మహిళా ఓటర్లే అని విస్పష్టంగా చెబుతామన్నారు ఆయన సతీమణి లీలావతి. మద్యం మహమ్మారి కారణంగా నష్ట పోయిన కుటుంబాలు, సంక్షేమపథకాల్లో కోతలు, ఇప్పుడు కూటమి మేనిఫెస్టో ద్వారా వారికి కలగనున్న ప్రయోజ నాలతో పాటు ఇన్నేళ్లుగా జీవీ మీద పెంచుకున్న నమ్మకాలే తమ గెలుపు ధీమాకు కారణం అన్నారామె. గురువారం వినుకొండ మండలం పెరుమాళ్లపల్లిలో జీవీ ఆంజనేయులుకు మద్దతుగా లీలావతి ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి తెలుగుదేశం సూపర్ సిక్స్ పథకాలపై అవగాహన కల్పించి సైకిల్ గుర్తుపై ఓటేసి జీవీ ఆంజనేయులును, లావు శ్రీకృష్ణదేవరాయలు ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ఇలా ఏ వర్గాన్ని తీసుకున్నా మహిళలకు ఇప్పుడు వైకాపా ప్రభుత్వంలో అందుతున్న ప్రయోజనాల కంటే కూటమి ప్రభుత్వంతో కలిగే మేలే అధికమన్నారు లీలావతి. మరీముఖ్యంగా ప్రతి ఇంటికి కుళాయి ద్వారా ఉచిత మంచినీటి సరఫరా వంటి హామీల విలువ ఏమిటో పల్నాడు జిల్లా మహిళలకు మరింత బాగా తెలుసన్నారు. సూపర్ సిక్స్ హామీలు మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకోవడానికి, ఆత్మగౌరవం తో సాధికారిత వైపు అడుగులు వేసేందుకు సహాయంగా ఉంటాయనీ ఆమె తెలిపారు .

# పోస్టల్ బ్యాలెట్లు భారీగా వినియోగం

గుంటూరు, మేజర్ న్యూస్: పోస్టల్ బ్యాలెట్‌కు సంబంధించి గురువారం (09-05-2024) తాడికొండ నియోజకవర్గానికి సంబంధించి చలపతి కాలేజీ ఆఫ్ ఇంజనీరింగ్ , లాం, తాడికొండలో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ కేంద్రంలో 148, మంగళగిరి నియోజకవర్గానికి సంబంధించి నిర్మలా హై స్కూల్ ఫెసిలిటేషన్ కేంద్రంలో 179, పొన్నూరు నియోజక వర్గానికి సంబంధించి ఆర్య వైశ్య కళ్యాణ మండపం ఫెసిలిటేషన్ కేంద్రంలో 101, తెనాలి నియోజక వర్గానికి సంబంధించి శ్రీ రావి సాంబయ్య మున్సిపల్ బాయ్స్ హై స్కూల్ ఫెసిలిటేషన్ కేంద్రంలో 193 , ప్రత్తిపాడు నియోజకవర్గానికి సంబంధించి లయోలా పబ్లిక్ స్కూల్, నల్లపాడు ఫెసిలిటేషన్ కేంద్రంలో 107, గుంటూరు పశ్చిమ నియోజకవర్గానికి సంబంధించి గవర్నమెంట్ వుమెన్స్ జూనియర్ కళాశాల ఫెసిలిటేషన్ కేంద్రంలో 114 , గుంటూరు తూర్పు నియోజక వర్గా నికి సంబంధించి ఆంధ్ర క్రిస్టియన్ కాలేజీ ఫెసిలి టేషన్ కేంద్రంలో 145 పోస్టల్ బ్యాలెట్ వేయడం జరిగింది.